Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 25 | సంచిక : 159 | హైదరాబాద్ | శనివారం 14 జూన్ 2025 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య భీకర యుద్ధం



## భగ్గుమన్న పశ్చిమాసియా

### ఇరాన్ అణు కేంద్రాలు, క్షిపణి స్థావరాలు, సైనిక ప్రధాన కార్యాలయంపై విరుచుకుపడిన ఇజ్రాయెల్

- 200కుపైగా యుద్ధ విమానాలతో వందకుపైగా లక్ష్యాలపై బాంబుల వర్షం
- ఇరాన్ భూభాగంలోకి రహస్యంగా డ్రోన్లు తరలించి కచ్చితత్వంతో దాడులు
- ముగ్గురు కీలక సైన్యాధికారులు, అణుశాస్త్రవేత్తలు మృతి
- 78 మంది పౌరుల మరణం... 329 మందికి గాయాలు
- తొలుత 100 డ్రోన్లతో ప్రతిదాడికి దిగిన టెహ్రాన్, తర్వాత వందల కొద్దీ క్షిపణుల ప్రయోగం
- టెల్ అవీవ్, జెరూసలేంలో పేలుళ్లు.. పలువురికి గాయాలు
- రెండు ఇజ్రాయెల్ యుద్ధ విమానాలను కూల్చిన ఇరాన్!
- తాజా ఘర్షణతో పెట్రోల్, డీజిల్ ధరలకు రెక్కలు



పశ్చిమాసియా మరోసారి భగ్గుమంది. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య తీవ్రస్థాయిలో యుద్ధం మొదలైంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ శుక్రవారం భీకరస్థాయిలో విరుచుకుపడగా.. ఇరాన్ సైతం అంతేస్థాయిలో ప్రతిదాడులు చేసింది. తొలుత ఇరాన్ అణు, సైనిక స్థావరాలు, సైనిక ఉన్నతాధికారులు లక్ష్యంగా వందల క్షిపణులు, డ్రోన్లతో ఇజ్రాయెల్ దాడిచేసింది. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ప్రారంభమైన దాడులు శుక్రవారం సాయంత్రం కూడా కొనసాగాయి.

జెరూసలేం: ఈ భీకర పోరులో కీలకమైన మిలిటరీ నాయకత్వాన్ని, అణుశాస్త్రవేత్తలను ఇరాన్ కోల్పోయింది. ఆ దేశ అణు కేంద్రాల్లోని మౌలిక వసతులు తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ దాడుల్లో 78 మంది ఇరాన్ పౌరులు మృతి చెందారు. 329 మంది గాయపడ్డారు. రెండు ఇజ్రాయెల్ యుద్ధ విమానాలను కూల్చినట్లు ఇరాన్ ప్రకటించింది. అయితే, దీనిని టెల్ అవీవ్ వర్గాలు తోసిపుచ్చాయి. ప్రతీకార దాడులకు దిగిన ఇరాన్ తొలుత భారీ సంఖ్యలో డ్రోన్లను ఇజ్రాయెల్‌పైకి పంపింది. ఆ తర్వాత శుక్రవారం రాత్రి వందల సంఖ్యలో క్షిపణులను ప్రయోగించింది. దీంతో టెలి అవీవ్, జెరూసలేంలలో పలు చోట్ల పేలుళ్లు జరిగాయి. పదుల సంఖ్యలో ఇజ్రాయెలీలు గాయపడ్డారు. పలు భవంతులు దెబ్బతిన్నాయి. టెల్ అవీవ్‌లోని ఇజ్రాయెల్ రక్షణ శాఖ ప్రధాన కార్యాలయం వద్ద పేలుళ్లు సంభవించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఇరాన్ క్షిపణులను అడ్డుకోవడంలో ఇజ్రాయెల్‌కు అమెరికా సహకారాన్ని అందిస్తోంది.
ఇజ్రాయెల్‌లోని పలు ప్రాంతాల లక్ష్యంగా శుక్రవారం రాత్రి రెండు వందలకు పైగా క్షిపణులు టెహ్రాన్ వైపు నుంచి దూసుకొచ్చాయని స్థానిక మీడియా వర్గాలు పేర్కొన్నాయి. పౌర నివాసాలపై దాడులు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఇరాన్‌ను ఇజ్రాయెల్ రాజకీయ పార్టీల నేతలు హెచ్చరించారు. ఇరాన్ ఎదురుదాడిలో నష్టం వివరాలను ఇజ్రాయెల్ అధికారికంగా ప్రకటించలేదు. దేశంలో మాత్రం ఆత్యయిక పరిస్థితిని విధించింది. దేశవ్యాప్తంగా సైన్యాన్ని

- మిగతా 2వ పేజీలో



## ఎలా బతికానో నాకే అర్థం కాలేదు

### మృత్యుంజయుడు విశ్వాస్

ప్రజాతీర్పు ప్రతినిధి, అహ్మదాబాద్

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం నుంచి అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డ విశ్వాస్ కుమార్ రమేశ్ అదృష్టం, సత్వర నిర్ణయం కలగలిసి తాను ప్రాణాలు దక్కించుకోగలిగానని మీడియాకు వెల్లడించారు. "విమానం టేకాఫ్ అయిన వెంటనే విమానంలో గ్రీన్, వైట్ లైట్స్ ఆగిపోయాయి. టేకాఫ్ కోసం వేగం పెంచారనుకున్నా. అంతలోనే హాస్టల్ భవనంలోకి విమానం దూసుకెళ్లింది. నేను విమానం నుంచి బయటకు దూకలేదు. నా సీటు (11ఏ) విమానం ఎడమ వైపున ఎమర్జెన్సీ ద్వారానికి దగ్గరగా ఉంది. విమానంలో నేను కూర్చున్న భాగం బీజే వైద్య కళాశాల హాస్టల్ ప్రాంగణంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో పడింది. విమాన అత్యవసర ద్వారం తెరచుకోవడంతో అది గ్రహించి దాని గుండా బయటకు వచ్చేశా. మిగతా ప్రయాణికులకు హాస్టల్ భవనం

- మిగతా 2వ పేజీలో



## ఎన్నికల భరోసా!

### 10-15 రోజుల్లో రైతులకు పెట్టుబడి సాయం

- స్థానిక ఎన్నికలకుముందేపంపిణీకి కసరత్తు
- నిధుల సమీకరణ ప్రారంభించిన ప్రభుత్వం
- 4వేలకోట్ల రుణం కోసం ఆర్బీఐకి ఇండెంట్

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

అన్నదాతలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'రైతు భరోసా' పెట్టుబడి సాయం మరో 10-15 రోజుల్లోనే అందే అవకాశం కనిపిస్తోంది. జూలై నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న రాష్ట్ర ప్రభుత్వం... ఆలోపే రైతు భరోసా పంపిణీని పూర్తి చేయాలని భావిస్తోంది. రైతుల ఖాతాల్లో వానాకాలం రైతు భరోసా జమచేసిన తర్వాతే స్థానిక ఎన్నికల నగారా మోగించనుంది. ఈ క్రమంలోనే నిధుల సమీకరణపై దృష్టి సారించింది. ఇటీవల రిజర్వ్‌బ్యాంకు నుంచి రూ. 3 వేల కోట్ల అప్పు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం.. మరో రూ. 4వేల కోట్లకు శుక్రవారం ఇండెంటు పెట్టింది. ఈ నిధులన్నీ

- మిగతా 2వ పేజీలో

# గురుకులాల్లోనూ డే స్కాలర్ చదువు అందిద్దాం



### సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయండి

పట్టణాలు, నగరాల్లో ప్రభుత్వ పాఠశాలలు పెంచండి

విద్యాశాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

"నాణ్యమైన భోజనం, ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండటంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారు. అలాంటిచోట్ల మౌలిక వసతులను సంపూర్ణంగా వినియోగించుకునేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చి చదువుకొని... ఇళ్లకు వెళ్లేలా డే స్కాలర్లకూ అవకాశం ఇవ్వడంపై అధ్యయనం చేయండి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్

- మిగతా 2వ పేజీలో



## పార్టీలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు

### మూడున్నరేళ్లలో మరో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు: మంత్రి పొంగులేటి

ప్రజాతీర్పు ప్రతినిధి, పెద్దపల్లి

'పార్టీలకతీతంగా ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తాం.. మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం.. రెండు, మూడు విడతల్లో గులాబీ కండువా కప్పుకొన్న అర్హులకూ కేటాయిస్తాం' అని రాష్ట్ర రెవెన్యూ,

- మిగతా 2వ పేజీలో

## మరోమారు అనిశా ముందుకు కేటీఆర్!

### సోమవారం హాజరు కావాలంటూ నోటీసులు

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్



ఫార్ములా-ఈ రేసు కేసు దర్యాప్తులో భాగంగా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కు అనిశా మరోమారు నోటీసులు జారీ చేసింది. ఫార్ములా-ఈ రేసుకు సంబంధించి పూర్తి అవగాహన ఉన్నందున దీనిపై తాము నమోదు చేసిన కేసు దర్యాప్తులో భాగంగా విచారణకు హాజరుకావాలంటూ కేటీఆర్‌కు అవినీతి నిరోధకశాఖ డీఎస్పీ మజీద్ అలీఖాన్ శుక్రవారం నోటీసు జారీ చేశారు. ఈ నెల 16వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు తమ ఎదుట హాజరుకావాలని అందులో పేర్కొన్నారు. ఈ కేసులో అనిశా అధికారులు గతంలోనే కేటీఆర్‌తో పాటు ఇతర నిందితులుగా ఉన్న పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ పూర్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్, హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను కూడా విచారించింది. తర్వాత లండన్‌లో ఉన్న ఫార్ములా-ఈ ఆపరేషన్స్ సీఎఫ్‌వోను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించింది. ఇదే కేసులో కేటీఆర్‌ను మరోసారి విచారించేందుకు గత నెల 29వ తేదీనే తమ ఎదుట హాజరుకావాలని అనిశా అధికారులు నోటీసులు జారీ చేశారు. కానీ విదేశీ ప్రయాణం ఉన్నందున ఆ తేదీలో తాను విచారణకు

- మిగతా 2వ పేజీలో



## అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ ఆదర్శం

### మాతో కలిసి పనిచేసేందుకు రండి

'గ్లోబల్ లీడర్స్ సమ్మిట్'లో మంత్రి శ్రీధర్‌బాబు

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

సంక్షేమం, అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పలు దేశాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఇంటర్నేషనల్ బిజినెస్ కొలాబరేషన్(ఐబీసీ) ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్ తాజ్‌డెక్కన్‌లో నిర్వహించిన 'గ్లోబల్ లీడర్స్ సమ్మిట్- 2025'ను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు అసాధ్యమనుకున్నారని, అయితే అభివృద్ధిలో అత్యంత వేగంగా అన్‌స్టాపబుల్ స్థాయికి ఎదిగిందన్నారు. రాష్ట్ర జీడీపీ రూ. 16.12 లక్షల కోట్లకు చేరిందని,

- మిగతా 2వ పేజీలో

# ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య భీకర యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

అప్రమత్తం చేసింది. ఇజ్రాయెల్ దాడులపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేని మండిపడ్డారు. శిక్ష తీవ్రంగా ఉంటుందని ఇజ్రాయెల్‌పై హూంకరించారు. జాతినుద్దేశించి ప్రసంగించిన ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. మరోవైపు ఇప్పటికైనా తమతో అణు ఒప్పందం కుదుర్చుకోవాలంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు సూచించారు. తాజా ఘర్షణపై ప్రపంచ దేశాలు స్పందించాయి. తక్షణమే ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని ఇరుదేశాలకు హితవుపలికాయి. ఇరాన్ ప్రతిదాడికి దిగడంతో పశ్చిమాసియాకు యుద్ధ నౌకలను, సైనిక వ్యవస్థలను అమెరికా తరలిస్తోంది. శుక్రవారం అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోలు, డీజిల్ ధరలు 12 శాతానికి పైగా పెరిగాయి.

ఇరాన్ కాలమానం ప్రకారం.. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఇజ్రాయెల్ తొలుత దాడులు చేసింది. శుక్రవారం ఉదయం, రాత్రి కూడా దాడులు కొనసాగించినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ఇరాన్‌లోని అణుకేంద్రాలు, సైనిక ప్రధాన కార్యాలయం, క్షిపణి స్థావరాలు లక్ష్యంగా టెల్ అవీవ్ వ్యూహాత్మకంగా ఈ ప్రణాళికను అమలుచేసినట్లు తెలుస్తోంది. ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలను ముందుగా దెబ్బతీసిందని, దీని కోసం ఆ దేశంలోకి రహస్యంగా డ్రోన్లను తరలించి, అక్కడే ఓ స్థావరాన్ని ఏర్పాటు చేసుకుని కోవర్టు ఆపరేషన్ నిర్వహించిందని ఇజ్రాయెల్ వర్గాలు వెల్లడించాయి. ఆ తర్వాత యురేనియం శుద్ధి కేంద్రాలపై రెండు వందలకు పైగా యుద్ధ విమానాలు, క్షిపణులతో పలుమార్లు దాడులు చేసినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇరాక్ కీలక అణు కేంద్రం ఉన్న నతాంజ్‌లోనూ పేలుళ్లు సంభవించాయి. నేలమాళిగలో నిర్వహిస్తోన్న మరో రెండు అణు శుద్ధి కేంద్రాలు... ఫోర్డో, ఇస్ఫహాన్ పైనా శుక్రవారం రాత్రి ఇజ్రాయెల్ దాడి చేసింది.



### అణుకార్యక్రమాన్ని దెబ్బతీశాం

తాజా దాడులతో ఇరాన్ అణు కార్యక్రమాన్ని దెబ్బతీశామని ఇజ్రాయెల్ ప్రకటించుకుంది. పశ్చిమ ఇరాన్‌లోని క్షిపణి ప్రయోగ కేంద్రాలు, డజన్ల కొద్ది రాడార్ కేంద్రాలనూ ధ్వంసం చేసినట్లు తెలిపింది. ఇజ్రాయెల్ దాడులను ఇరాన్ ధ్రువీకరించింది. దేశవ్యాప్తంగా ఆత్యయిక పరిస్థితిని ప్రకటించింది. కెర్మాన్‌షాహ్, టెహ్రాన్‌లలోని పలు ప్రాంతాల్లో పేలుళ్లు జరిగినట్లు పేర్కొంది. తమ అణు కేంద్రాలు సురక్షితంగానే ఉన్నాయనే అర్థం స్ఫురించేలా...దాడుల జరిగిన ప్రాంతాల్లో రేడియేషన్ ఏమీ పెరగలేదని ఇరాన్ పేర్కొంది. ఇరాన్‌లోని నతాంజ్ యురేనియం శుద్ధి కేంద్రంపై ఇజ్రాయెల్ దాడి చేసిందని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) కూడా ధ్రువీకరించింది. ఇరాన్ మిలిటరీ ప్రధాన కార్యాలయంలో జరిగిన పేలుళ్లలో ఆ దేశానికి చెందిన పలువురు సైనికాధికారులతో పాటు మూడు మిలిటరీ విభాగాల అధినేతలూ చనిపోయారు. వీరిలో ఇరానియన్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) చీఫ్ మేజర్ జనరల్ హొస్సేన్ సలామీ, సైనిక దళాల పర్యవేక్షకుడు జనరల్ మహమ్మద్ బాఘేరి, దేశ క్షిపణి కార్యక్రమ అధిపతి జనరల్ అమీర్ అలీ హాజీజదే ఉన్నట్లు సుప్రీం లీడర్ ఖమేని నిర్ధారించారు. దీంతో ఆ దేశం కీలక సైనిక నాయకత్వాన్ని కోల్పోయినట్లు అయింది. వీరి స్థానంలో కొత్తవారిని నియమించింది. అగ్రశ్రేణి అణు శాస్త్రవేత్తలు కూడా మరణించారు. ఇజ్రాయెల్‌పై ప్రతీకారం తప్పదని ఖమేనీ, ఇరాన్ అధ్యక్షుడు పెజెస్కియాన్ హెచ్చరించారు. నివాసాలపై దాడిచేసి ఇజ్రాయెల్ తన దుర్మార్గపు స్వభావాన్ని మరోసారి బహిర్గతం చేసిందని ఖమేనీ మండిపడ్డారు. ఆ వెంటనే ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతిదాడులు మొదలయ్యాయి.

### ఉనికిని కాపాడుకోవడం కోసమే దాడి: ఇజ్రాయెల్

ఇరాన్‌పై తాజా దాడికి ఇజ్రాయెల్...'రైజింగ్ లయన్' అని పేరు పెట్టింది. తమ దేశ ఉనికిని కాపాడుకునేందుకే ఈ చర్య తీసుకున్నట్లు ప్రధాన మంత్రి నెతన్యాహు తెలిపారు. ఇరాన్ అణ్వాయుధాల వల్ల తమ దేశానికి కలిగే ముప్పును తొలగించేందుకే ఈ చర్యను చేపట్టామన్నారు. 'రైజింగ్ లయన్' తొలి దశ మాత్రమే పూర్తయ్యిందని, ఇది కొనసాగుతుందని స్పష్టం చేశారు.

### ఇరాక్ గగనతలం మూసివేత..

ఉద్రిక్తతల దృష్ట్యా ఇరాక్ ముందు జాగ్రత్త చర్యగా తమ గగనతలాన్ని మూసివేసింది. అన్ని విమానాశ్రయాల్లో విమానాల రాకపోకలను నిలిపివేసింది. ఇరాన్ ప్రయోగించిన డ్రోన్లు తమ గగనతలం నుంచి వెళ్లాయని ఇరాక్, జోర్డాన్ తెలిపాయి. తమ భూభాగంలో కూలిపోయే ప్రమాదం ఉందని భావించి వాటిని కూల్చివేసినట్లు జోర్డాన్ ప్రకటించడం గమనార్హం.

### అమెరికా ఏమందంటే...

ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఏకపక్ష చర్య తీసుకుందని అమెరికా పేర్కొంది. ఇజ్రాయెల్ తన ఆత్మరక్షణ కోసం దాడులు అవసరమని తెలిపిందని అగ్రరాజ్యం వెల్లడించింది. అయితే ఇజ్రాయెల్ వైమానిక దాడులతో తమకేమి సంబంధం లేదని స్పష్టం చేసింది. టెహ్రాన్ తమ దేశానికి చెందిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకోవద్దని సూచించింది. పరిస్థితి పూర్తిగా చేయిదాటక ముందే ఇరాన్ తమతో అణుఒప్పందం చేసుకోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సూచించారు.

# ఎన్నికల భరోసా!

(మొదటి పేజీ తరువాయి)

సమకూరాక రైతులకు వానాకాలం పెట్టుబడి సాయాన్ని అందించనుంది.

రాష్ట్రంలో కోటిన్నర ఎకరాల సాగు భూమి ఉన్నట్లుగా రికార్డుల్లో ఉంది. గత ప్రభుత్వం రైతు బంధు పథకం కింద ఎకరాకు రూ.5 వేల చొప్పున పంపిణీ చేయగా... ప్రతి సీజన్‌కు సుమారుగా రూ.7,500 కోట్లు అవసరమయ్యేవి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత యాసంగి(2024- 25) సీజన్‌లో పథకం పేరును రైతు భరోసాగా మార్చి, 2023-24 యాసంగి సీజన్‌లో 1.52 కోట్ల ఎకరాలకు రూ.7,625 కోట్లు పంపిణీ చేసింది. రైతు బంధును ప్రక్షాళన చేసి కొత్త మార్గదర్శకాలు జారీ చేసేందుకు సమయం పడుతుందంటూ (2024- 25) వానాకాలం సీజన్‌లో రైతు భరోసా ఇవ్వలేదు. ఆ తర్వాత మొన్నటి యాసంగి సీజన్‌లో 57లక్షల మంది రైతులకు చెందిన 84 లక్షల ఎకరాలకు రూ. 5,058 కోట్లు మాత్రమే పంపిణీ చేసింది. 4 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకే పెట్టుబడి సాయం అందించింది. ఇక, ప్రస్తుత వానాకాలం సీజన్‌లో మొత్తం విస్తీర్ణానికి రైతు భరోసా ఇస్తారా? అప్పటి లాగే పెద్ద రైతులను మినహాయించి చిన్న, సన్నకారు రైతులకే పరిమితం చేస్తారా? అన్నది చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా ఏటా వానాకాలం సీజన్‌లో 1.30కోట్ల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేస్తుంటారు. మరో 20 లక్షల ఎకరాలు వ్యవసాయ భూముల జాబితాలో ఉన్నప్పటికీ... సాగుకు యోగ్యంగా లేవు. దీంతో ఈ 20 లక్షల ఎకరాలను రైతు భరోసా నుంచి మినహాయించే అవకాశాలున్నాయి. 1.30లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇస్తే.. రూ.7,800 కోట్లు అవసరమవుతాయి. గత యాసంగి సీజన్ మాదిరిగా చిన్న, సన్నకారు రైతులకే భరోసాను పరిమితం చేస్తే.. రూ.6-7వేల కోట్లు సరిపోయే అవకాశం ఉంది. ఈ మేరకు, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నిధుల సమీకరణలో నిమగ్నమైంది. ఈ నెల 10వ తేదీన ఆర్‌బీఐ నుంచి రూ.3వేల కోట్ల అప్పు తీసుకున్న సర్కారు.. తాజాగా శుక్రవారం మరో రూ.4 వేల కోట్ల రుణం కోసం ఇండెంటు పెట్టింది. ఈ సొమ్ము 17వ తేదీ నాటికి ఖజానాకు చేరనుంది. ఈ నిధులతోనే రైతుభరోసా అమలుచేయాలనే ఆలోచనలోప్రభుత్వం ఉంది.

### రైతు భరోసా తర్వాతే స్థానిక సమరం

రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు కూడా వాయిదా పడుతూ వస్తున్నాయి. 2023 డిసెంబరులో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత... 2024 జనవరి, ఫిబ్రవరి నెలల్లోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భావించినా.. లోక్‌సభ ఎన్నికల కారణంగా సాధ్యం కాలేదు. ఆ తర్వాత కులగణన చేపట్టాలని, జనాభాలో ఎవరి వాటా ఎంతో తేలిన తర్వాతే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ఆలస్యమైంది. ఎట్టకేలకు వచ్చే నెలలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్న ప్రభుత్వం.. ఆ లోపే ఒక కీలక పథకాన్ని అమలు చేయాలనే ఆలోచనతో ఉంది. వానాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేశాక, ఎన్నికలకు వెళ్తే బాగుంటుందని రేవంత్ సర్కారు భావిస్తున్నట్లు తెలిసింది.



### క్యాబినెట్ భేటీలో తుది నిర్ణయం

ఈ నెల నాలుగో వారంలో నిర్వహించనున్న మంత్రివర్గ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, రైతు భరోసాపై చర్చించనున్నారు. స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌ను ఈ నెలాఖరులో జారీ చేయాలా? జూలైలో ఎన్నికలు నిర్వహిస్తే... ఏ తేదీల్లో నిర్వహించాలి? గ్రామపంచాయతీ ఎన్నికలు, ప్రాదేశిక (ఎంపీటీసీ, జడ్పీటీసీ) ఎన్నికలు ఒకే నెలలో నిర్వహిస్తే ఎలా ఉంటుంది? లేకపోతే కొంత వ్యవధి ఇస్తే ఎలా ఉంటుంది? అనే అంశాలు చర్చకు రానున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడేలోపే రైతుభరోసా సాయాన్ని పంపిణీ చేయాలని భావిస్తున్న నేపథ్యంలో స్పష్టమైన తేదీని ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

# గురుకులాల్లోనూ డే స్కాలర్ చదువు అందిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారం విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ... "కోరుకున్న విద్యార్థులందరికీ గురుకులాల్లో సీట్లు ఇవ్వలేం. అయితే, డే స్కాలర్లకు సైతం గురుకులాల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందించవచ్చు. తర్వాత వారు ఇళ్లకు వెళ్లి కుటుంబంతో గడపొచ్చు. దీనిపై పరిశీలించండి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర విభాగాల కింద ఇంటర్ వరకు ఉన్న వివిధ విద్యాసంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలి. ఈ క్రమంలోనే రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న చోట కొత్తగా ప్రస్తుత ఏడాది నుంచే 571 ప్రభుత్వ పాఠశాలలను ప్రారంభిస్తున్నాం.



### ఆ స్థలాల్లో కొత్త పాఠశాలలు

రాష్ట్రంలో పట్టణీకరణ వేగంగా జరుగుతున్నందున పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని కొత్త పాఠశాలలను ఏర్పాటు చేయాలి. హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన/వదిలేసిన స్థలాల్లో వాటిని ప్రారంభించండి. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తే ప్రయోజనం ఉంటుంది. మనిషి జీవితంలో కుటుంబం, సమాజాల ప్రాధాన్యాన్ని, వాటిపై ఉండాల్సిన బాధ్యతను పిల్లలకు తెలిసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు బాధ్యతాయుత పౌరులుగా మారతారు" అని అభిప్రాయపడ్డారు. అద్దె చెల్లించని కారణంగా గురుకులాల భవనాలకు వాటి యజమానులు తాళాలు వేస్తున్న విషయం తనకెందుకు చెప్పలేదని అధికారులను సీఎం ప్రశ్నించినట్లు సమాచారం. సమీక్షకు కొందరు సరిగా సన్నద్ధమై రాలేదని ఆయన అసంతృప్తి వ్యక్తంచేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా తెలంగాణ విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఎండీ గణపతిరెడ్డి... వీరనారి చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీ భవనాల ఆకృతుల నమూనాలను చూపించగా... సీఎం రేవంత్‌రెడ్డి వాటికి కొన్ని మార్పులు సూచించినట్లు సమాచారం. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, కళాశాల, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డి, ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

### ఆ చట్టం అమలుపైనా చర్చ!

విద్యా హక్కు చట్టంలోని 12(1)(సి) సెక్షన్‌ను అమలు చేస్తామని, దాని ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25% సీట్లను పేద విద్యార్థులకు కేటాయించేలా చూస్తామని, ఫీజులను తామే చెల్లిస్తామని ప్రభుత్వం ఇప్పటికే హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో సీఎం సమీక్షలో దానిపైనా చర్చించినట్లు సమాచారం. కర్ణాటక తరహాలో ప్రభుత్వ పాఠశాలలు లేనిచోట్ల మాత్రమే విద్యార్థులకు ప్రైవేట్‌లో చదువుకునే అవకాశం ఇవ్వడంపై ప్రభుత్వం యోచిస్తోంది. ఈ క్రమంలోనే కొత్తగా ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేస్తే... సమస్యే ఉండదని భావించి 571 పాఠశాలలను ప్రారంభించాలని నిర్ణయించినట్లు భావిస్తున్నారు.

# అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

10.1% వృద్ధిరేటుతో దేశ సగటు(9.9%)ను దాటేసిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నరలోనే రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించిందని వెల్లడించారు. గత 14 నెలల్లో లైఫ్‌సైన్సెస్ రంగంలో రూ.40వేల కోట్ల పెట్టుబడులను సాధించి, 2 లక్షల ఉద్యోగాలు సృష్టించామని తెలిపారు. అగ్రో ఇన్నోవేషన్, ఏఐ గవర్నెన్స్, స్మార్ట్ హెల్త్ సిస్టమ్, సస్టైనబుల్ మాన్యుఫ్యాక్చరింగ్, క్లీన్ ఎనర్జీ తదితర అంశాల్లో ప్రపంచ దేశాలతో కలిసి పనిచేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. బ్రెజిల్, జర్మనీ, రష్యా, కామెరూన్, మాల్టా, యూకే, బల్గేరియా, బెల్జియం, యూఏఈ, దుబాయ్ తదితర 25 దేశాల ప్రతినిధులు సదస్సులో పాల్గొనడం శుభపరిణామమని పేర్కొన్నారు. తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలు, రాష్ట్రప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను ఆయా దేశాల్లోని పారిశ్రామికవేత్తలకు వివరించి, పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని విదేశీ ప్రతినిధులను కోరారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ డిప్లమాటిక్ రిలేషన్స్(ఐవోడీఆర్) గవర్నర్ లిల్లో మత్రా, కార్యదర్శి మార్సెల్లో పట్టి, బెల్జియం ఎంపీ ఇవాన్ పెట్రోవ్, జర్మనీ దౌత్యవేత్త డానియెల్ జెర్బిన్, అర్జెంటీనా ఎంపీ క్లాడియో సింగోలనీ, ఐబీసీ ఛైర్మన్ సాల్మన్ గట్టు, డైరెక్టర్ గ్లోరియా సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# మరోమారు అనిశా ముందుకు కేటీఆర్!

(మొదటి పేజీ తరువాయి)

రాలేనని, తిరిగి వచ్చిన తర్వాత హాజరవుతానని కేటీఆర్ లిఖితపూర్వకంగా అనిశాకు తెలిపారు. ఆ మేరకు అనిశా అధికారులు తాజాగా కేటీఆర్‌కు నోటీసులు జారీ చేశారు. దీంతో కొంతకాలంగా మరుగునపడిన ఫార్ములా-ఈ కేసు మరోమారు తెరపైకి వచ్చింది.

### కేటీఆర్‌కు నోటీసులు కక్ష సాధింపే: హరీశ్‌రావు

ఫార్ములా-ఈ కేసులో మరోసారి కేటీఆర్‌కు నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధింపేనని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు ఒక ప్రకటనలో విమర్శించారు. "తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్‌రెడ్డి దర్యాప్తు సంస్థలను యథేచ్ఛగా దుర్వినియోగం చేస్తున్నారనడానికి తాజా నోటీసులే నిదర్శనం. ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయాలని నిరంతరం ప్రశ్నిస్తున్న కేటీఆర్ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకే రేవంత్‌రెడ్డి ఈ నోటీసులు పంపించారు. ఎన్ని రకాలుగా వేధించినా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం మాత్రం ఆపేది లేదు" అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కేటీఆర్‌కు నోటీసులివ్వడాన్ని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 'ఎక్స్' వేదికగా ఖండించారు. ఎన్ని కుట్రలు పన్నినా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూనే ఉంటామని ఆమె పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన పరిపాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు.. నోటీసుల పేరుతో ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఎన్ని నోటీసులిచ్చినా.. తెలంగాణ గొంతుకగా పోరాడుతూనే ఉంటామని, వైఫల్యాల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ఫార్ములా-ఈ కేసులో నోటీసులపై ఆయన ఒక ప్రకటనలో స్పందించారు. "ఫార్ములా-ఈ రేసు కోసం గత భారాస ప్రభుత్వం హెచ్ఎండీఏ అధికారిక బ్యాంకు ఖాతా నుంచి.. పారదర్శకంగా ఫార్ములా-ఈ సంస్థ ఎకౌంట్‌కు రూ.44 కోట్లు పంపించింది. ఆ డబ్బులు ఇప్పటికీ ఆ సంస్థ ఖాతాలోనే ఉన్నా, వాటిని వెనక్కి రప్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. ఎన్నిసార్లు నోటీసులిచ్చినా.. చట్టాలను గౌరవించే పౌరుడిగా తప్పకుండా విచారణకు వెళ్తాను. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కూడా ఏసీబీ కేసు ఉంది. ఇద్దరం జడ్జి సమక్షంలో.. లై డిటెక్టర్ పరీక్షను ఎదుర్కొందాం. దీనికి రేవంత్‌రెడ్డి సిద్ధమేనా?" అని కేటీఆర్ ప్రశ్నించారు.

# ఎలా బతికానో నాకే అర్థం కాలేదు

(మొదటి పేజీ తరువాయి)

గోడ అడ్డు కావడంతో బయటకు రాలేకపోయారు. విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదు" అని తెలిపారు. "అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు" అంటూ ప్రమాద క్షణాలను గుర్తుచేసుకొని విశ్వాస్ బాధపడ్డారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన్ను ప్రధాని మోదీ శుక్రవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# పార్టీలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల నివాసాలు మంజూరు చేశామని.. వచ్చే మూడున్నరేళ్లలో మరో 20 లక్షలు కేటాయిస్తామని చెప్పారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. శుక్రవారం ఆయన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి పెద్దపల్లి జిల్లాకేంద్రంలో రెండు పడక గదుల ఇళ్ల సముదాయం, మహిళా, ట్రాఫిక్, గ్రామీణ ఠాణాలు, ఎలిగేడు మండలకేంద్రంలో పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ వినియోగదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుండగా, అందులో పురుగులున్నాయంటూ ప్రచారం చేస్తున్నారన్నారు. పదేళ్ల పాలనలో పేదల సొంతింటి కల తీర్చలేని భారాసకు తమ పాలనను విమర్శించే హక్కు లేదన్నారు. భారాస పాలకులు సొంత అవసరాలకు పెద్ద భవనాలు నిర్మించుకున్నా, పేదలకు ఇళ్లు కట్టించలేదని విమర్శించారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మండల కేంద్రంగా ఏర్పాటైన 24 ఏళ్లకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు కృషితో ఎలిగేడులో పోలీస్‌స్టేషన్ అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు, కలెక్టర్ శ్రీహర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్‌కిశోర్ ఝా పాల్గొన్నారు.

# రాజన్న ఆలయం ఈవోగా ఐఏఎస్ అధికారిని నియమించాలని డిమాండ్ చేసిన ఎర్రం మహేష్

ప్రజాతీర్పు ప్రతినిధి, వేములవాడ



దక్షణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి భక్తులకు మెరుగైన సౌకర్యల కల్పనా కోసం కోడెల సంరక్షణ కోసం అవినీతి జరుగకుండా పరిపాలి చినడానికి భక్తుల మనో భావాలు కాపాడడం కోసం రాష్ట్ర ప్రభుత్వంన్ని డిమాండ్ చేసిన ఎర్రం మహేష్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

# డీలిమిటేషన్ ప్రక్రియ అభ్యంతరాలపై అధికారుల నామ మాత్రపు పరిశీలన

(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 13)



కరీంనగర్ పట్టణంలోని విలీన గ్రామమైనటువంటి దుర్శెడ్ గ్రామం ప్రస్తుత డివిజన్ నెంబర్ 3 కు సంబంధించి డీలిమిటేషన్ ప్రక్రియ సజావుగా జరగలేదని జిల్లా కలెక్టర్ కు సోమవారం రోజున దుర్శెడ్ మాజీ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు ఇచ్చిన వినతిపత్రం మేరకు నేడు నగరపాలక సంస్థ కు సంబందించిన టి. పి. ఎస్. అధికారి సంధ్య వారి సిబ్బంది తో కలసి దుర్శెడ్ కు వచ్చారు. అయితే కేవలం కంప్లైంట్ ఇచ్చిన వ్యక్తులకు ఫోన్ చేసి దుర్శెడ్ స్టేజి వద్దకు రమ్మని పిలిచి వివరాలు అడిగారు. అయితే కంప్లైంట్ దారులు దుర్శెడ్ మాజీ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, గోపాలపూర్ కు చెందిన ఊరడి మల్లారెడ్డి 3వ డివిజన్ లో గల్లంతైన ఓట్ల ఏ డివిజన్లో కలిపారో ఫీల్డ్ విజిట్ చేసి చూపించాల్సిందిగా అధికారిని కోరారు, కానీ వారు ఫీల్డ్ విజిట్ చేయకుండా అంతా మేము చూసుకుంటాం అని ముక్తసరి సమాధానం చెప్పి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ సంపత్ రావు మాట్లాడుతూ డీలిమిటేషన్ ప్రక్రియ సుజావుగా లేదని కంప్లైంట్ ఇచ్చిన నేపథ్యంలో వారు రావడం సంతోషంగానే ఉందని కానీ ఎలాంటి ఫీల్డ్ విజిట్ చేయకుండా గల్లంతైన సుమారు 933 ఓటర్లు ఏ డివిజన్లో ఉన్నాయో తెలుపకుండా కేవలం నవమాత్రపు ఎంక్వయిరీ చేసి కేవలం రెండు నిమిషాల్లోనే వారు వెళ్లడం, ఫీల్డ్ విజిట్ కు రాకపోవడం చాలా తీవ్ర నిరాశకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకొని రెండు గ్రామాలకు సంబందించిన సమస్యలను పరిష్కరించాల్సిందిగా వారు డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో నోట్‌బుక్స్ పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ

ప్రజా తీర్పు ప్రతినిధి, రామడుగు జూన్ 13



కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని వన్నారం గ్రామంలో శుక్రవారం పాఠశాల ప్రారంభోత్సవ దినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి గాజుల శ్రీనివాస్ 10 వేల రూపాయల విలువైన నోట్‌బుక్స్‌ను విరాళంగా అందజేశారు. ఈ నోట్‌బుక్స్‌ను రామడుగు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం కూడా మా గ్రామ ప్రభుత్వ పాఠశాలకు నోట్‌బుక్స్‌తో పాటు వంటపాత్రలు అందజేశారు. పాఠశాల అభివృద్ధికి గాజుల శ్రీనివాస్ చేసిన ఈ సహకారానికి మా గ్రామం తరపున ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గుంట ఓం ప్రకాష్, గుత్తూరి శ్రీనివాస్, పొన్నాల అజయ్, ఉపాధ్యాయులు లక్ష్మయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి,జాన్13(ప్రజాతీర్పు):



జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్ నిర్మల్ పట్టణంలోని జోహార్ నగర్ లో జరుగుతున్న డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం పరిశీలించారు. డ్రైడే కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం, మంగళవారం లో పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. దోమల వలన వ్యాపించే వ్యాధుల గురించి మరియు కాలానుగుణంగా వ్యాపించే వ్యాధుల గురించి విస్తృతంగా అవగాహన కార్యక్ర మాలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. దోమల అభివృద్ధిని అడ్డు కోవాలంటే లార్వా స్థాయిలోనే పకడ్బందీ చర్యలు చేపట్టాలని, తద్వారా దోమలు వృద్ధి చెందకుండా చూడ వచ్చునని తెలియజేశారు. ప్రజలందరూ కూడా తమ ఇంటి పరిసరాలలో నీరు నిలువ లేకుండా చూడాలని ముఖ్యంగా ప్లాస్టిక్ డబ్బాలు, పగిలిపోయిన రంజన్లు, కొబ్బరి చిప్పలు, టైర్లు, కొబ్బరి బోండాలు, పగిలిపోయిన కుండలు మొదలగు వాటిని తొలగించాలని అదేవిధంగా కూలర్ల లో నీటిని వారానికి ఒకసారి పూర్తిగా తొలగించి తిరిగి నింపు కోవాలని తెలియజేశారు. వర్షాలు పడుతున్న దృష్ట ప్రజలందరూ కూడా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తద్వారా వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా విస్తరణ, మీడియా అధికారి బారె రవీందర్, ఆరోగ్య పర్యవేక్షకులు బోజారెడ్డి ,ఆరోగ్య సహా యకులు సాయినాథ్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు గ్రామ మునిసిపల్ సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన మృతులకు సిపిఐ సంతాపం.

- మృతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్.

(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 13)



అహ్మదాబాద్ లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటన ప్రజలందరినీ తీవ్రంగా కలిచివేసిందని, విమాన ప్రమాద ఘటనలో మృతి చెందిన వారందరికీ సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి వైపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తుందని, మృతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ అహ్మదాబాద్ విమానాశ్రయం నుండి లండన్‌లోని గాట్విక్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం %ూ×%-171 టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోవడం, సిబ్బందితో సహా 242 మందితో ప్రయాణిస్తున్న విమానం, విమానాశ్రయ సమీపంలో ఉన్న వైద్య కళాశాలలోకి దూసుకెళ్లి కూలిపోయిందని, విమానంలో ఉన్న ప్రయాణికులతో పాటు బిల్డింగ్ లో భోజనం చేస్తున్న డాక్టర్లు, వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు కూడా చనిపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయిందని, సాంకేతిక కారణాలవల్ల ఈ సంఘటన జరిగి ఉండవచ్చని, ఇంత పెద్ద ఘటన జరగడం భారతదేశాన్ని కాకుండా యావత్తు ప్రపంచాన్ని విషాదంలో ముంచిందని, భారత ప్రయాణికులతో పాటు వివిధ దేశాలకు చెందిన ప్రయాణికులు మృతి చెందడం అత్యంత బాధాకరమని, విమాన ప్రయాణాలకు ముందు సాంకేతిక కారణాల ను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఈ ఘటనపై సమగ్రమైన దర్యాప్తు జరపాలని, మృతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని శ్రీనివాస్ కోరారు.

## మున్సిపల్ డివిజన్ల పునర్విభజనలో లోటుపాట్లను సరిదిద్దండి

- రాష్ట్ర మంత్రులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చిన ఎంఐఎం నేత గులాం అహ్మద్

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్, జూన్ 13)



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇటీవల అధికారులు వెల్లడించిన డివిజన్ల పునర్విభజన అశాస్త్రీయంగా జరిగిందని, ఈ ప్రక్రియలో లోటుపాట్లు చోటు చేసుకున్నాయని వాటిని తక్షణమే సరిదిద్దేలా చొరవ తీసుకోవాలని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ శుక్రవారం రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. డివిజన్ల పునర్విభజన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంతో, తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డివిజన్ల డీలిమిటేషన్ పేరుతో మెజారిటీ డివిజన్లలో దళితులు, ముస్లింల ఓట్లను ఒక డివిజన్ తో మరొక డివిజన్ కు, సంబంధం లేకుండా ఇండ్లను కలిపేశారని మండిపడ్డారు. దళితులు ముస్లింలు, కార్పొరేటర్లుగా గెలిచి మున్సిపల్ లో అడుగు పెట్టకూడదనే దురాలోచనతో కొందరు అధికారులు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఎంఐఎం డివిజన్లలో దళితులు, ముస్లింలు మెజారిటీగా ఉన్న డివిజన్లను ముక్కలు చేయడం సమంజసం కాదన్నారు. బిజెపి నాయకుల కనుసన్నల్లో మున్సిపల్ డివిజన్ల పునర్విభజన జరిగినట్లు తమ అనుమానాలు ఉన్నాయని, ఈఅంశాలను పరిశీలిస్తే, తాను చేసిన వ్యాఖ్యలకు బలం చేకూరుస్తోందనితెలిపారు. 26,28, 34, 36, 54, 45, 47, 44 డివిజన్లను ఏప్రాతిపదికన ముక్కలు చేశారని, ఇది కేవలం కుట్రతో ఎంఐఎం పార్టీ గెలవకుండా అడ్డుకోవాలన్న ఆలోచన విధానం అమలు చేయడంలో ఏఅధికారుల పాత్ర ఉందో గమనించి వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పాత ప్రాతిపదికనే డివిజన్లను కొనసాగించాలని డిమాండ్ చేశారు. డివిజన్ల పునర్విభజనలో మార్పులు చేర్పులు స్వల్పంగా ఉండటం చూసాము కానీ ఏకంగా ఒక డివిజన్ కు సంబంధించిన ఓట్లను సంబంధంలేని మరో డివిజన్ కు కలపడం వెనుక ఎవరికి లబ్ధి చేకూర్చే ఉద్దేశమున్నదో అర్థం చేసుకోవచ్చన్నారు. డివిజన్ల పునర్విభజనపై అవసరమైతే కోర్టుకు వెళ్లేందుకు ఎంఐఎం పార్టీ వెనుకాడబోదన్నారు. ఇప్పటికే తమ పార్టీ తాజా మాజీ కార్పొరేటర్లు ఆయా డివిజన్లకు సంబంధించి పలు అభ్యంతరాలను గత మునిసిపల్ కమిషనర్ కు అందజేశారని చెప్పారు. ఈఅంశాన్ని రాష్ట్ర మంత్రులకు కూలంకషంగా విన్నవించడం జరిగిందని అన్నారు. ఆయా డివిజన్లలో పునర్విభజనలో జరిగిన లోటు పాట్లను సరిదిద్దేవరకు ఎంఐఎం పోరాటం ఆగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై తమకు నమ్మకం ఉందని డివిజన్ల పునర్విభజనలో జరిగిన అభ్యంతరాలను పరిశీలిస్తామని, లోటుపాట్లను సరిదిద్దెల చొరవ తీసుకుంటామని ఇద్దరు రాష్ట్ర మంత్రులు, నూతన మున్సిపల్ కమిషనర్ తమకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.



## ఆషాడమాసం బోనాలకు ప్రత్యేక నిధులు ఇప్పించాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేసిన నియోజకవర్గ ఆలయ కమిటీల సభ్యులు

మల్కాజిగిరి ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్) :-

శుక్రవారం మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి మల్కాజ్గిరి నియోజకవర్గ ఆలయ కమిటీల సభ్యులు ఆషాడమాసం బోనాలకు ప్రత్యేక నిధులు ఇప్పించాలని వినతి పత్రాలను అందజేశారు. అందుకు గాను ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు తెలియజేసి నిధులు మంజూరు అయ్యేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, జేఏసీ వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి, ఫరీద్, జెకె సాయి గౌడ్, బాలకృష్ణ, శంకర్, శ్రీనివాస్, గణేష్, వినీత్, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన స్నేహ మిత్ర డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు

కాప్రా ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్):-

సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో గత 17 సంవత్సరాల నుండి ప్రవేటు ట్రాన్స్పోర్ట్ ఆటో మరియు వ్యాన్లు నడుపుతున్నాము అని ఈ సంవత్సరం నుండి బస్సులలో వ్యాన్లలో పిల్లలను ఆటో మరియు వ్యాన్ లో ఎక్కవద్దు అని మా బస్సు లోనే రావాలి అని స్కూల్ యాజమాన్యం ఒత్తిడి తెస్తున్నారు అని మాకు బ్రతకడానికి వేరే దారి లేదు అని వారు ఎమ్మెల్యే కి వినతి పత్రం సమర్పించారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి ఆటో వ్యాన్ డ్రైవర్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కుషాయిగూడ బస్తి దవాఖాన నీ ఆకస్మికంగా తనిఖీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే

కాప్రా సర్కిల్ ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్):-

కుషాయిగూడ బస్తి దవాఖాన నీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.దవాఖాన లో నెలకొన్న ప్రధాన సమస్య నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డాక్టర్లు ,దవాఖాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బెస్ట్ అవైలబుల్ స్కూల్లో బిల్లులు చెల్లించాలి

(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 13)

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎస్సీ / ఎస్టీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన బెస్ట్ అవెలబుల్ స్కూల్ ట్యూషన్, హాస్టల్ ఫీజు బిల్లులు చెల్లించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేసినట్లు రాష్ట్ర కన్వీనర్ సముద్రాల అజయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలో ఎస్సీ/ఎస్టీ విద్యార్థుల కోసం 190 బెస్ట్ అవెలెబుల్ స్కూల్లు నడుస్తున్నవని, ప్రతి రోజు కూలి పని చేస్తే గాని పూట గడవని స్థితిలో ఉన్న పేద దళిత ఎస్సీ / ఎస్టీ విద్యార్థుల కోసం బెస్ట్ అవెలబుల్ స్కూల్ ప్రవేశపెట్టి విద్యార్థులను ఎంతో ప్రయోజకులను చేసే విధంగా ప్రభుత్వం తోడ్పాడునందిస్తుందనీ తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 25 వేల మంది పేద విద్యార్థిని, విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారనీ, వారి ట్యూషన్, హాస్టల్ ఫీజు కలిపి మొత్తం ఇప్పటి వరకు సుమారు 200 కోట్ల వరకు పెండింగ్ బకాయిలు ఉన్నాయని, ఇంతకు ముందు ఏ ప్రభుత్వం ఉన్నప్పటికి క్వార్టర్ వైజ్ గా డబ్బుల విడుదల చేశారని, కాని గత రెండు సంవత్సరాల నిధులు విడుదల కావటం లేదని వివరించారు. ఈ బకాయిలు ఉండడం వలన పాఠశాల యాజమాన్యం ఈ పథకాన్ని కొనసాగించడానికి ముందుకు రావడం లేదని తెలిపారు. ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న తరుణంలో పిల్లలకు డ్రెస్సులు, పాఠ్య పుస్తకాలు లేదన్నారు. అందువలన మా పేద ఎస్సీ/ఎస్టీ విద్యార్థిని, విద్యార్థులు చదువుకునే పరిస్థితి లేక చదువు మానేసే స్థితి నెలకొనే అవకాశం ఏర్పడిందని వివరించారు. రాష్ట్రంలో 190 బెస్ట్ అవెలబుల్ స్కూల్లో విద్యను అభ్యసిస్తున్న 25 వేల మంది జీవితాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే బకాయిలను చెల్లించాలని ఈ సందర్భంగా కోరారు.

# మహిళ సంక్షేమమే "శుక్రవారం సభ" ధ్యేయం

- 6 యేండ్ల లోపు వారిని అంగన్వాడీల్లో చేర్పించాలి
- మహిళలందరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 13)**



మహిళల సంక్షేమమే శుక్రవారం సభ ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ లోని దుర్గమ్మగడ్డ అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చదువుతోపాటు ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తారని అన్నారు. నూతన సిలబస్ తో, ప్రత్యేక శిక్షణ పొందిన టీచర్లతో అంగన్వాడీల్లో బోధిస్తున్నామని అన్నారు. పిల్లలు ఎత్తుకు తగిన బరువుతో ఆరోగ్యంగా ఉండేలా అంగన్వాడీల్లో శ్రద్ధ తీసుకుంటారని తెలిపారు. 3 నుండి ఆరు సంవత్సరాల పిల్లలందరిని అంగన్వాడీలకు పంపించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ప్రత్యేక క్యాంపుల్లో ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా మహిళలకు 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని తెలిపారు. మహిళలందరూ ఈ పరీక్షలు చేయించుకుని, ఇక్కడ అందించే ఉచిత మందులు తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు. ఆరోగ్య మహిళ పరీక్ష ద్వారా ప్రమాదకరమైన వ్యాధులను ముందుగా గుర్తించి నివారించవచ్చని తెలిపారు. అంగన్వాడి కేంద్రం పరిధిలోని గర్భిణీలు, బాలింతలు, పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన వివరాలు ప్రతి నెలా నమోదు చేసి శుక్రవారం సభలో ప్రజలకు వినిపిస్తున్నామని అన్నారు. తద్వారా వారి ఆరోగ్య స్థితిగతులను వివరిస్తున్నామని తెలిపారు. ప్రసవాల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని, అనవసరంగా డబ్బులు వృథా చేసుకోవద్దని సూచించారు. తానూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే జన్మించానని తెలిపారు. శుక్రవారం సభలో అవగాహన ద్వారా జిల్లాలోని మహిళల్లో రక్తహీనతను నివారించగలుగుతున్నామని వెల్లడించారు. అనంతరం దుర్గమ్మ గడ్డ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు కోడిగుడ్డు బిర్యానీతో మధ్యాహ్నం భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సిడిపిఓ సబిత, వైద్యాధికారులు సనా, సూపర్వైజర్ రేణుక, ఆర్పీలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన మాధవరపు నర్సింగరావు

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 13**

బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు కన్నెపల్లి మండలంలోని లింగాల,నాయకన్ పేట, మూత్తాపూర్,జన్కాపూర్ గ్రామంలోని పలు లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాజీ బెల్లంపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరపు నర్సింగరావు ఆత్మ చైర్మన్ ఓడ్డెటి హనుమంతు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పప్పుల రామాంజనేయ,భీమిని మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ,యూత్ కాంగ్రెస్ బెల్లంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏల్పుల రోహిత్ కన్నెపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



దక్షిణ మధ్య రేల్వే దక్షిణ మధ్య రైల్వే South Central Railway
प्रेस विज्ञप्ति పత్రికా ప్రకటన Press Release

PR No. 161 Dt: 12th June, 2025

**Eight Special Trains between Tirupati and Karimnagar**

In order to clear extra rush during Summer Season, South Central Railway will run summer weekly special trains between Tirupati and Karimnagar as detailed below:-

| Sl. | Tr. No. | From - To | Days of Run | Date of Journey | No. of Services |
|---|---|---|---|---|---|
| 1 | 02761 | Tirupati - Karimnagar | Sun | 06.07.2025 to 27.07.2025 | 04 |
| 2 | 02762 | Karimnagar - Tirupati | Mon | 07.07.2025 to 28.07.2025 | 04 |

Tr. No. 02761/02762 Tirupati – Karimnagar – Tirupati Specials (08 services):

These special trains will stop at Renigunta, Gudur, Nellore, Ongole, Chirala, Tenali, Vijayawada, Madhira, Khammam, Dornakal, Mahbubabad, Warangal, Jammikunta and Peddapalli stations in both the directions.

A. Sridhar
Chief Public Relations Officer
South Central Railway

## కరీంనగర్-తిరుపతి ట్రైన్ కు కృషి చేసిన మంత్రి పొన్నంకు ధన్యవాదాలు

### హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి.ప్రణవ్

**(ప్రజాతీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్ :13: శుక్రవారం**

హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సుదూర ప్రాంతాలకు వెళ్ళే క్రమంలో ప్రజల సౌకర్యార్థం, కరీంనగర్ నుండి తిరుపతికి వెళ్ళే ట్రైన్ సదుపాయాన్ని వారానికి రెండు సార్లు నడిపేలా అనేక మార్లు కేంద్రానికి విజ్ఞాపన చేసి,కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు,కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవి,స్థానిక ఎంపీ బండి సంజయ్ కుమార్ కు హుజురాబాద్ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపుతూ... ఒక ప్రకటన విడుదల చేశారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్..గతంలో ఎం.పీ.గా ఉన్న సమయంలో పొన్నం జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేశారని,కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జమ్మికుంట రైల్వే స్టేషన్ ను మోడల్ రైల్వే స్టేషన్ గా మార్చి ఆధునీకరణ చేశారని అన్నారు.ప్రస్తుతం ఎం.పీ.గా ఉన్న బండి సంజయ్ రైల్వే స్టేషన్ల.భివృద్ధికితగిన నిధులు తీసుకురావాలని మరిన్ని ట్రైన్ సర్వీసులు జమ్మికుంట లో ఆగేలా చూడాలని,అలాగే నిత్యం ట్రాఫిక్ తో ఇబ్బంది పడుతున్న ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నీ త్వరగాపూర్తిచేయాలని డిమాండ్ చేశారు.

## బ్లాక్‌బాక్స్ లభ్యం

అహ్మదాబాద్‌లో ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమాన ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్న ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో(ఏఏఐబీ), గుజరాత్ ఉగ్రవాద వ్యతిరేక దళం(ఏటీఎస్) అధికారులకు బ్లాక్‌బాక్స్, డిజిటల్ వీడియో రికార్డర్స్ లభ్యమయ్యాయి. ఈ మేరకు పౌరవిమానయానశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది.

## కలెక్టర్ ఆదేశాలతో మున్సిపల్, మెప్మా సిబ్బందికి హెల్త్ స్క్రీనింగ్ నిమిత్తము హెల్త్ క్యాంపులు

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 13)**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లాలోని 4 మున్సిపాలిటీలైన కరీంనగర్, చొప్పదండి, హుజురాబాద్, జమ్మికుంట లలో ఆయా మున్సిపల్ ఆఫీసులలోనే వారి సహకారంతోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో అక్కడి మున్సిపల్ స్టాఫ్ కి మరియు మెప్మా సిబ్బంది అందరికీ హెల్త్ స్క్రీనింగ్ నిమిత్తము హెల్త్ క్యాంపులు నిర్వహించారు. ఇందులో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో మొత్తం అవుట్ పేషెంట్ విభాగంలో 231 మందికి, షుగర్ వ్యాధి పరీక్షలు 21 మందికి, తర్వాతి ఇన్వెస్టిగేషన్స్ కొరకు బ్లడ్ శాంపిల్స్ 41 మందికి, గర్భాశయం ముఖద్వారం క్యాన్సర్ పరీక్షలు 35 మందికి మరియు7 గురిని రెఫెరల్ చేయడం జరిగింది. క్యాన్సర్ స్క్రీనింగ్, కంటి పరీక్షలు మరియు అధిక రక్తపోటు, షుగర్ వ్యాధి స్క్రీనింగ్ మరియు వాటికి సంబంధించిన వ్యాధి నిర్ధారణ అయినవారికి అక్కడే తగిన మందులు ఇచ్చారు. తర్వాత కాలానుగుణంగా వచ్చే వ్యాధుల గురించి వాటి నివారణ చర్యల గురించి, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ సరియైన పోషకాహారం తీసుకుంటూ రక్తహీనత, వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించటం జరిగింది. కరీంనగర్ మున్సిపల్ ఆఫీసులో జరిగిన హెల్త్ స్క్రీనింగ్ క్యాంపులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ, పి ఓ డి టి టి డాక్టర్ ఉమాశ్రీ, పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సనజవేరియా, డిపిహెచ్ఎన్ఓ విమల, డాక్టర్ అలేఖ్య, డాక్టర్ నవ్య, డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ ప్రణీత, మున్సిపల్ అధికారులు మరియు స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 100 రోజుల ప్రణాళికలో భాగంగా తడి, పొడి చెత్త పై అవగాహన కారిక్రమం నిర్వహించిన నాగారం మున్సిపల్ కమిషనర్ .భాస్కర్ రెడ్డి

**నాగారం ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్):-**



నాగారం మున్సిపల్ పరిధిలోని రచ్చ రామ్ రెడ్డి గార్డెన్స్ లో మహిళలకు తడి మరియు పొడి చెత్త పై అవగాహన కల్పించడం జరిగినది. రోజు వారి కార్యక్రమాలలో మిగిలిన తడి చెత్తను తమ ఇంటిలోనే కంపోస్ట్ ఎరువు తయారు చేయు విధానాన్ని అవగాహన కల్పించనైనది. జాతీయ పోషక ఆహార సమస్త వారి ప్రతినిధి ఆధ్వర్యంలో రోజువారి పోషక ఆహార విలువలపై అవగాహన కల్పించనైనది. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో తయారుచేసిన ఉత్పత్తులను మేళాలో ప్రదర్శించినైనది.రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని రాంపల్లిలోని 3వ వార్డ్ %ణా=% ఎంక్లవే లో నాలా క్లీనింగ్ చేయనైనది. రాంపల్లి వార్డు కార్యాలయంలో సిబ్బందికి హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ %వా%.భాస్కర్ రెడ్డి,మేనేజర్,%దీ%. సురేష్ రెడ్డి, జాతీయ పోషక ఆహార నుండి ఋషికేష్, మెప్మా ఎడిఎంసీ నరసింహ మరియు మెప్మా సభ్యులు పాల్గొన్నారు.



## నేను మీ గడ్డం వినోద్ వెంకట్ స్వామి బెల్లంపల్లి ఎమ్మెల్యే

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 13**

గుజరాత్ లోని అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రయాణం దుర్ఘటన చాలా దారుణం .అంతమంది దేశ- విదేశీయులు, పిల్లలు ప్రాణాలను కోల్పోవడం చాలా బాధాకరం. అదేవిధంగా భోజనం చేస్తున్న" మేడికో విద్యార్థులు "వారికి తెలియకుండానే వారి ప్రాణాలను కోల్పోవడం ఎంతోమంది కన్నవారికి కడుపుకోత. ఇంత దారుణమైన సంఘటన మన భారతదేశంలోని ప్రతి ఒక్కరికి ఎంతో బాధ కలిగించింది. ఇలాంటి దారుణాలు జరగకుండా భారత ప్రభుత్వం మరియు విమాన సంస్థలు సాంకేతిక లోపాలు లేకుండా ప్రయానికుల పట్ల శ్రద్ధ వహిస్తూ, తగు సూచనలు పాటిస్తూ ప్రతి ప్రయాణికునికి నమ్మకం కలిగిస్తూ కాపాడుకోవాలని తెలియజేస్తూ అదేవిధంగా మరణించిన ప్రతి ఒక్కరికి ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ వారందరికీ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను.గడ్డం వినోద్ వెంకట్ స్వామి (ఎమ్మెల్యే ,బెల్లంపల్లి)



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

**నర్సంపేట జూన్ 13 (ప్రజాతీర్పు)**

నర్సంపేట పట్టణానికి చెందిన 8వ వార్డు వాస్తవ్యులు మున్నూరు కాపు సంఘం నర్సంపేట పట్టణ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేల్పుల సాంబయ్య మరణించగా వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్,మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, దూడేల సాంబయ్య,నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి నాడెం నాగేశ్వర్లు, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు డిష్ బాబా,ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య,8వ వార్డు అధ్యక్షులు గీరగాని రమేష్,16వ వార్డు అధ్యక్షులు భానాల శ్రీనివాస్,20వ వార్డు అధ్యక్షులు రామగోని శ్రీనివాస్,23వ వార్డు అధ్యక్షులు పెద్దపెల్లి శ్రీనివాస్, బీరం భరత్ రెడ్డి,ముత్యాల వీరాస్వామి,దేశి సాయి పటేల్, గట్టు ఆనంద్,తదితరులు పాల్గొన్నారు..



## గౌతమ్ నగర్ రైల్వే గేటు వద్ద ఆర్ యు బి నిర్మాణానికి చర్యలు

### ఆర్ యు బి నిర్మాణం కోసం వివిధ శాఖల అధికారులు, బీఆర్ఎస్ నాయకుల పరిశీలన

**మల్కాజ్గిరి ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్) :-**

మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి సలహా సూచనల మేరకు గౌతమ్ నగర్ రైల్వే గేటు వద్ద ఆర్ యు బి నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు రైల్వే, జిహెచ్ఎంసి, విద్యుత్ తో పాటు వివిధ శాఖల అధికారులు, బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. శుక్రవారం రైల్వే గేటు వద్ద ఆర్ యు బి నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. అంచనా వ్యయం సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని స్థల సేకరణతో పాటు నిర్మాణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఇంజనీరింగ్ అధికారులు రవి ప్రకాష్, సతీష్ బాబు, విద్యుత్ ఏ.డి.ఈ.చంద్రశేఖర్, జలమండలి ఏఈ నవీన్, జిహెచ్ఎంసి ఏఈ దివ్య జ్యోతి, బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, నర్సింగ్ రావు, కావల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### రహమత్ హుస్సేన్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 13)**



టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియామకమై తొలిసారిగా కరీంనగర్ కు వచ్చిన రహమత్ హుస్సేన్ కు కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రహమత్ హుస్సేన్ మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాల నుండి కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో పనిచేస్తున్న తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టిపిసిసి అధ్యక్షులు శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. తెలియజేసుకుంటున్నాను. మైనారిటీల అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీలో ప్రాధాన్యత లేదని కొందరు పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి మైనారిటీలకు ఏం చేసిందని ప్రశ్ని%శీ%చారు. మైనార్టీల సమస్యలు మంత్రి పొన్నం ప్రభాకర్ , రాష్ట్ర కాంగ్రెస్ రథసారథి బొమ్మ మహేష్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఏండి తాజ్ ,ఎస్ఏ మోసిన్ అహమ్మద్ అలీ, పొన్నం సత్యం, హైమద్ పులి కృష్ణ ఎండి అజీ మ్, అబ్దుల్ రహమాన్, ములకల ప్రవీణ్, సలీముద్దీన్, దిండిగాల మధు, ఎండి చాంద్, వంగల విద్యాసాగర్, గంగుల దిలీప్, చింతల కిషన్, మూల జైపాల్, షబానా మహమ్మద్, అమీర్, హసీనా, షహేన్షా, జొన్నల రమేష్, బషీర్, బషీరుద్దీన్,కుంభాల రాజకుమార్, హనీఫ్, ఫిరోజ్, సయ్యద్, ఇమ్రాన్,షాకీర్, తన్వీర్, ఉప్పరి రవి, కరీం, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు దేశంలో మేకిన్ ఇండియా స్వచ్ఛభారత్

- 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వంలో సంకల్పంతో సహకార మహేశ్వర మండల శాఖ కార్యశాల
- మహేశ్వరంమండల్ అధ్యక్షుడు టి యదీష్ ఆధ్వర్యంలో కార్యశాల

**(మహేశ్వరం నియోజకవర్గం ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో మహేశ్వరం మండల అధ్యక్షులు టి యాదిష్ అధ్యక్షతన మండల కార్యశాల 13 జూన్ 25 శుక్రవారం రోజున పెద్దపులి నాగారం గ్రామంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో... బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కన్వీనర్ బిజెపి మండల మహేశ్వరం ఇంచార్జ్ బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ... భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి అయినందున దేశంలో మేకింగ్ ఇండియా స్వచ్ఛభారత్ రైతులకు పేదలకు గ్రామపంచాయతీ లకు నిధులు అందించడమే కాకుండా మన భారతదేశాన్ని ప్రపంచ అగ్రదేశాలలోనే జిడిపి 11వ స్థానం నుంచి 4వ స్థానానికి తేవడం జరిగింది మరో రెండు మూడు సంవత్సరాలలో అగ్రరాజంగా మన భారతదేశం అంటూ రైతులకు ఎరువులు ఈ కార్యక్రమంలో భాగంగా.. ముక్క నరసింహ రెడ్డి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు, పాపయ్య గౌడ్ బిజే కెఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే జంగయ్య యాదవ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎం సుదర్శన్ రెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, అనంతయ్య గౌడ్ బిజెపి చేవెళ్ల సహ కన్వీనర్, యాదయ్య గౌడ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, మాధవాచారి బిజెపి జిల్లా కౌన్సిల్ నెంబర్, కుండే వెంకటేష్ బీజేవైఎం పార్లమెంట్ కన్వీనర్, కుండే కుమార్ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, సుదర్శన్ యాదవ్ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, దేశ నాయక్ రాష్ట్ర నాయకులు బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ప్రయివేట్ పాఠశాలల దీటుగా ప్రభుత్వా పాఠశాలను అభివృద్ధి చేయించాం.ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్, జూన్ 13 (ప్రజాతీర్పు)**

బాలానగర్ డివిజన్ చెరబండ రాజు నగర్ లో నూతనంగా అభివృద్ధి చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు మరియు దుస్తులు పంపిణీ చేసిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు అరుణ్ జ్యోతి ,ఎం ఈ ఓ హరీష్ చంద్ర తో పాటు,బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా,చెరబండ రాజు నగర్ అధ్యక్షులు సంద్ర సునీల్ కుమార్,ప్రధాన కార్యదర్శి సి హెచ్ .సాగర్ నాయకులు దేవులపల్లి కృష్ణమూర్తి,రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్ , ఓదయ్య ,జక్కా శ్రీనివాస్ రావు , ముత్యాల మురళీధర్ ముదిరాజ్ , మధులత , రిషియాదవ్ , సందీప్ , మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీసీ లకు 42శాతం రిజర్వేషన్స్ జీ వో ఇచ్చే స్థానిక ఎన్నికలు జరపాలి

- ప్రతి మహిళకు 2500 పెన్షన్ హామీ నీ నెరవేర్చాలి
- మహిళలను చైతన్య పరిచే కార్యాచరణ చేపడుతాం

**ప్రజాతీర్పు ప్రతినిధి హుజురాబాద్**



రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన ప్రతి వాగ్దానం నెరవేర్చడములో పూర్తిగా విఫలమయ్యిందని వచ్చే స్థానిక ఎన్నికలకు ముందే 42 శాతం బి సి లకు రిజర్వేషన్లు కల్పించే ఎన్నికలు నిర్వహించాలని బా రా స జిల్లా మహిళ నాయకురాలు బి సి సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర నాయకురాలు కొయ్యడ శ్రీదేవి డిమాండ్ చేశారు శుక్రవారం నాడు ప్రజాతీర్పు ప్రతినిధి తో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ వాగ్దానం నెరవేర్చలేదనీ ఆమె విమర్శించారు. రాష్ట్ర ములో కులగనన చేసి కేంద్రానికి పంపి చేతులు దులుపుకున్న ప్రభుత్వం దానినీ అమలు చేయక ముందే స్థానిక ఎన్నికలు నిర్వహించదానికి సిద్ధమవుతుండటం సిగ్గు చెటన్నారు. అదేవిదంగా ప్రతి మహిళకు 2500 పెన్షన్ ఇస్తామని చెప్పిన హామీని మరచి పోయారన్నారు. 18నెలల కాలములో ఎంత మంది మహిళలను కోటీశ్వరులను చేసారో ప్రభుత్వం లో ఉన్న నేతలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళ సాధికారత కోసం పదేళ్ళ కె సి ఆర్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మహిళలకు పెన్షన్ ఇవ్వడమే కాకుండా ఒంటరి మహిళకు వితంతువులకు కల్యాణ లక్ష్మి ద్వారా పేద ఆడబిడ్డలను ఆదుకున్నది కె సి ఆర్ మాత్రమే నన్నారు. ఎన్నికల సందర్భంగా పేదలకు అనేకమయినా ఆశలు చూపి ఓట్లు వేయించుకున్న రేవంత్ రెడ్డి ఎన్నికల తర్వాత ఇచ్చిన హామీలన్నీ మరచి పోయాడన్నారు. రేవంత్ రెడ్డి పై పొల్యలను ఇంటింటికి తిరిగి మహిళలకు చెప్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చవరకు ప్రభుత్వం పై ఉద్యమం చేస్తామని శ్రీదేవి పేర్కొన్నారు

# ప్రభుత్వ క్రీడా పాఠశాలల ఎంపిక పోటీలకు దరఖాస్తులు

**విద్యాధికారి వేణు కుమార్**

**ప్రజాతీర్పు ప్రతినిధి, రామడుగు జూన్ 13**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో (స్పోర్ట్స్ స్కూల్) 2025%-%26 విద్యాసంవత్సరానికి నాలుగో తరగతిలో ప్రవేశాల కోసం మండల స్థాయి ఎంపిక పోటీలు జూన్ 17న రామడుగు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడామైదానంలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు మూడు అంచెల ఎంపిక విధానం ద్వారా జూన్ 17 న మండల స్థాయి ఎంపికలు, జూన్ 23 నుండి 26 వరకు జిల్లా స్థాయి ఎంపికలు, జూలై1 నుండి 5వరకు రాష్ట్ర స్థాయి ఎంపికలు జరగనున్నట్లు తెలిపారు. హకీంపేట్, కరీంనగర్, అదిలాబాద్ క్రీడా పాఠశాలల్లో బాలురు, బాలికలకు 20 సీట్ల చొప్పున మొత్తం 120 సీట్లు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. పోటీల్లో విద్యార్థులు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగెత్తు, 6,10 మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో, వెర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, ఎత్తు మరియు బరువు పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఫిజికల్ టెస్ట్ మొత్తం 27 మార్కులకు జరుగుతుందని, వయసు ధృవీకరణ కోసం మెడికల్ టెస్టులు, బోన్ అబ్ నార్మాలిటీ టెస్ట్లు నిర్వహించనున్నట్టు, 1 సెప్టెంబర్ 2016 నుంచి 30 ఆగస్టు 2017 మధ్య జన్మించి వయస్సు 8 నుండి 9 సంవత్సరాల మధ్య ఉన్న విద్యార్థులు అర్హులని, దరఖాస్తు చేసుకునే విద్యార్థులు 15 జూన్ 2025లోపు ఆన్లైన్లో టి జి ఎ న్ ఎ న్ . తె ల ం గా ణ . గో వ్ . ఇ న్ (%స్త్రంం.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీఙ.ఱఅ%) వెబ్సైట్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. లేదా ప్రత్యేక క్యూ ఆర్ కోడ్ ద్వారా పూర్తి సమాచారం పొందవచ్చని తెలిపారు. పూర్తి వివరాల కోసం మండల కన్వీనర్ వెలిచాల పిడి దత్తాత్రి 9849976087, రుద్రారం పిడి రమేష్, వెదిర పిడి ఇజాజ్, రామడుగు పిడి రూప 7989649021, గోపాల్ రావు పేట పిడి వీర్పాల్ రెడ్డి 8328404343, దేశరాజ్ పల్లి పిఈటి వెంకట్ లక్ష్మి లను సంప్రదించాలని తెలిపారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు మహేశ్వరం ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి నాయకులతో కలిసి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన మండల ఇన్చార్జ్ బక్కని రవి

**(మహేశ్వరం నియోజకవర్గం ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**



రంగారెడ్డి జిల్లా మహేశ్వర మండల కేంద్రం లో రఘుపతి కాంప్లెక్స్లో %వీ =ూ ూ .వీ ూ‌ూ. వీ ూ ఖీ%. అనుబంధ సంఘాల ముఖ్య కార్య కర్తల సమావేశం నిర్వహించారు ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండలం ఇన్చార్జి బక్కని రవి మాదిగ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణం జెండా గజ్జల నిర్మాణం పూర్తిచేయడం జులై 7న ఎమ్మార్పీఎస్31 ఆవిర్భావ దినోత్సవాల వేడుకలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారుఅలాగే మన ఉద్యమానికి సహకరించిన గ్రామాల్లో ఉన్న అన్ని కుల పెద్దలను పార్టీల కతీతంగా ఆహ్వానించి సత్కరించడం చేయాలి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ మాజీ అధ్యక్షులు జంగన్న మాదిగ శేఖర్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర నవీన్ కుమార్ మాదిగ మండల ఉపాధ్యక్షులు మల్లేష్ మాదిగ ఎర్ర రాజు మాదిగ రాములు మాదిగ స్వర్ణ గంటి ఆకాష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు



## అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన వారికి నివాళి..

**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు**

అహ్మదాబాద్లో జరిగిన విమాన ప్రమాదం తీవ్ర విషాదకరం.ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారిని గుర్తుచేస్కుంటూ మౌనం పాటించి నివాళులు అర్పించారు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి,స్టాండింగ్ కమిటీ మెంబెర్ వి. జగదీశ్వర్ గౌడ్ ఆయన కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఈ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ.బాధిత కుటుంబాలకు ఆ భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తున్నాము అని అన్నారు.



## రవికుమార్ యాదవ్ ను కలిసిన బీజేపీ శ్రేణులు

**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు**

విదేశీ పర్యటనను దిగ్విజయంగా ముగించుకొని నగరానికి తిరిగి వచ్చిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్ ను మసీద్ బండలోని అయన కార్యాలయం లో శుక్రవారం రోజు మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీజేపీ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్, అభిరామ్, జాజేరావు శ్రీను, ప్రభాకర్, నరేష్, హరీ లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే విదేశీ పర్యటన, సందర్శించిన ప్రదేశాల విషయాల గురించి పిచ్చా పాటిగా వారితో ముచ్చటించారు.



## కార్మిక శాఖ కార్యాలయంలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి..

- అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం ఏ.ఐ.సి.టి.యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తుడుం అనిల్ కుమార్

**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు**

తెలంగాణ రాష్ట్రంలోని కార్మిక శాఖ కార్యాలయాలలో గల ఖాళీ పోస్టులను భర్తీ చేసి కార్మిక సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర సంయుక్త లేబర్ కమిషనర్ చంద్రశేఖర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. .ఈ సందర్భంగా ఏ.ఐ.సి.టి.యు రాష్ట్ర అధ్యక్షులు తుడం అనిల్ కుమార్ మాట్లాడుతూ.... కార్మిక శాఖ కార్యాలయాలలో వివిధ స్థాయిల పోస్టులు ఖాళీగా ఉండటం వలన కార్మికుల సమస్యల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించపడుట లేదు.కార్మికులు క్లైములు నెలలు గడుస్తున్న పరిష్కరించడం లేదు.రాష్ట్రంలోని ఆయా ప్రాంతాలలో ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసి కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నర్రప్రతాప్, రాష్ట్ర రాష్ట్ర సహాయ కార్యదర్శి కంచ వెంకన్న రాష్ట్ర కమిటీ సభ్యులు మేక మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు..

## ఘటనా స్థలిని పరిశీలించిన మోదీ దవాఖానలో క్షతగాత్రులకు పరామర్శ

అహ్మదాబాద్: గుజరాత్లోని అహ్మదాబాద్లో 265 మందిని బలిగొన్న విమానం కూలిపోయిన ప్రదేశాన్ని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం పరిశీలించి ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. శుక్రవారం ఉదయం సర్దార్ వల్లభాయ్ పటేల్ విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోదీ నేరుగా విమానం కూలిపోయిన ప్రదేశానికి వెళ్లారు. ఘటనా స్థలిని 20 నిమిషాల సేపు ఆయన పరిశీలించారు.

# అమాయక హిందువులపై బనాయించిన అక్రమ కేసులను ఖండిస్తున్నాం - శ్రీరాములు అందెల

- బాధిత కుటుంబాలకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుంది - శ్రీరాములు అందెల

**(మహేశ్వరం నియోజకవర్గం ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**



మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని లక్ష్మీగూడా ప్రాంతంలో బక్రీద్ మరుసటి రోజు ఆదివారం నాడు రాత్రి సమయంలో గోమాత కళేబరాలను అక్రమంగా తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని అడ్డుకున్న సంఘటనకు సంబంధించి, మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి లో నివసిస్తున్న అమాయక హిందువులపై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేసి, వారిని చంచలగూడ జైలుకు రిమాండ్కు పంపిన నేపథ్యంలో ఈరోజు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు గారు, జల్ పల్లి గ్రామంలో బాధితుల కుటుంబాలను పరామర్శించేందుకు వారి నివాసానికి వెళ్లి అరెస్ట్ అయిన హిందూ యువకుల కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యాన్ని అందించారు. ఈ కష్ట సమయంలో వారి కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, న్యాయపరమైన సహాయంతోపాటు భారతీయ జనతా పార్టీ వారి వెంట నిలుస్తుందని హామీ ఇచ్చారు.అమాయకులను లక్ష్యంగా చేసుకుని వత్తిడి చర్యలు కొనసాగితే, కాషాయ దళం మౌనంగా ఉండదని, ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని పోలీస్ శాఖను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు మనోజ్, బిజెపి సీనియర్ నాయకులు గొరిగే మల్లేష్, శాంత కుమార్, నర్సింగ్ గౌడ్, సంతోష్, గొరిగే శ్రీకాంత్, శివ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, షేర్ సింగ్, హరికృష్ణ, శివ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో 50 శాతం ఫీజు రాయితీ

**సంగారెడ్డి ప్రజాతీర్పు ప్రతినిధి**

సంగారెడ్డివర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో ఫీజులో 50 శాతం రాయితీ ప్రకటించింది. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా విద్య అధికారి వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. సంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 50 శాతం వరకు ఫీజులో రాయితీ కల్పించాలని సంగారెడ్డి జిల్లా విద్యాశాధికారి (డీఈఓ) వెంకటేశ్వర్లు యాజమాన్యాలను కోరారు. దీనికి సంబంధించి ఉత్తర్వులను జూన్ 11న విడుదల చేశారు. సంగారెడ్డి జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో 50 శాతం వరకు ఫీజులో రాయితీ కల్పించాలని సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సాయినాథ్, ఉపాధ్యక్షులు ఎర్ర. వీరేందర్ కోరారు. దీనికి డీఈవో వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించారు. వెంటనే ఉత్తర్వులు జారీ చేశారు. ఏదైనా పాఠశాల యాజమాన్యం వినకపోతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఉత్తర్వులు జారీ చేయడం పట్ల డీఈవో వెంకటేశ్వర్లుకు సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సాయినాథ్, కార్యదర్శి ఎర్ర. వీరేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సాయినాథ్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సంగారెడ్డి జిల్లాలోని జర్నలిస్టులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ రాష్ట్రంలో రాబోవు 20 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ దే అధికారం

**పట్టణ యువజన కాంగ్రెస్ కార్యదర్శి దేశి సాయి పటేల్**

**నర్సంపేట జూన్ 13 (ప్రజా తీర్పు)**



తెలంగాణ రాష్ట్రంలో వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో 100% ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం, రైతులకు భూభారతి పేదలకు ఇందిరమ్మ ఇల్లు రైతులకు సన్న వడ్లకు 500 బోనస్ నిరుద్యోగులకు రాజీవ్ యువశక్తి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం యువతకు 60 వేల ఉద్యోగాలు 25 లక్షల రైతులకు రైతు రుణమాఫీ రైతు భరోసా 10 లక్షల ఆరోగ్యశ్రీ గిరిజనులకు గిరి సౌర జల పథకం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు సర్పంచుల కాంట్రాక్టర్ల పెండింగ్ బకాయిలు కొద్దికొద్దిగా చెల్లింపులు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ. స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలు కైవాసం చేసుకోవడం కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడి లాగా పని చేయాలని ఆయన కోరారు.

## నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్ దుకాణాలను అక్రమంగా అనర్హులకు కేటాయించారూ



- బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నాయకులు నిరసన
- అర్హులకు కేటాయించాల్సిన షేటర్లను అనర్హులైన వారికి కేటాయించారని ఆరోపించారు.

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 13**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ మున్సిపాలిటీలో షటర్లను లాటరీ పద్ధతి ద్వారా 25 మందికి కెటాయిస్తామన్నారు. కాని లాలూచి పడి అమ్ముడుపోయారు, లాటరీ తీసే సమయములో కొంతమంది పేర్లు కలిపి చీటీలను కమీషనర్ కి ఇచ్చి ఆ చిట్టిలో ఉన్న పేర్లనే ప్రకటించారనీ వారు ఆరోపించారు. ఈ తాతంగం అంత మంచిర్యాల జిల్లా కలెక్టర్ కలెక్టర్, దీపక్ కుమార్ బెల్లంపల్లి మున్సిపల్ అధికారుల సమక్షములోనే జరిగినదనీ తెలిపారు. నిజమైన లబ్దిదారులకు అన్యాయ%శీ% చేశారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. బెల్లంపల్లి కూరగాయల మార్కెట్ నూతన షెటర్లు లాటరీ ద్వార కేటాయింపు కూరగాయల వ్యాపారానికి సంభంధం లేని వారి పేర్లు డ్రా పద్ధతి ద్వారా అక్రమంగా షాప్స్ కేటాయించినతీరు ,చిటి అందించే సాక్షాలు, ఫోటో, విడియోలు మా దగ్గర ఉన్నాయని తెలిపారు. షటర్ల కేటాయింపు విషయంలో అవకతవకలకు పాలుపడిన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా కెటాయించిన వారి పేర్లను తొలగించి నిజమైన లబ్దిదారులకు కెటాయించాలని లేని పక్ష%శీ%లో అన్యాయం జరిగిన నిజమైన లబ్దిదారులు వ్యాపారస్తులను, ప్రజలను కలపుకొని, బెల్లంపల్లిలో పెద్దఎత్తున ఆందోలన, నిరాహారదీక్షలు చేపడతామని హెచ్చరించారు. అక్రమంగా కేటాయించిన 10,19,16,21.87 ఈ నంబర్ల గల షటర్ల ను అర్హులైన వ్యాపారస్తులకు కేటాయించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎండి అఫ్జల్, ఆనంద్ సుదర్శన్, ఖలీల్ బేగ్, అన్వర్ ఖాన్, శ్రీనివాస్, జలీల్ తదితరులు పాల్గొన్నారు

## విమాన ప్రమాదంపై దర్యాప్తు ప్రారంభం

అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన విమాన ప్రమాదంపై నగర పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ప్రమాదం వల్ల 265 మంది మరణించినట్లు పేర్కొన్నారు. ఈ సంఘటనపై ఇప్పటికే ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తును ప్రారంభించింది. మేఘానీ నగర్‌లోని ప్రమాద స్థలాన్ని ఎన్ఐఏ, ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థల అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఈ విమానంలో 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో ఒకరు మాత్రమే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. మిగిలిన మృతుల్లో ఎంబీబీఎస్ విద్యార్థులు, రెసిడెంట్ డాక్టర్లు ఉన్నారు. డిప్యూటీ చీఫ్ ఫైర్ ఆఫీసర్ ధ్రుమిత్ గాంధీ శుక్రవారం మాట్లాడుతూ, గాలింపు, సహాయ కార్యక్రమాలు ఉదయం ముగిసినట్లు తెలిపారు.

# రామగుండం పోలీస్ కమీషనరేట్ లో నూతనంగా ఏర్పడిన నాలుగు పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం

**మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 13**



రామగుండం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు మంజూరైన పోలీస్ స్టేషన్లను ఈరోజు రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, బాను ప్రసాద్ రావు లు, రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., పెద్దపల్లి కలెక్టర్ శ్రీ కోయ హర్ష, పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్ లు తదితరులతో కలిసి నూతనంగా మంజూరైన ఎలిగేడు పోలీస్ స్టేషన్, పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ లను ప్రారంభించారు. నూతన పోలీస్ స్టేషన్ ల ఏర్పాటుకు గౌరవ మంత్రి గారు, స్థానిక ఎమ్మెల్యే గారు చేసిన ప్రయత్నం, కృషి ఫలితగా ఒక రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోనే నాలుగు పోలీస్ స్టేషన్లను మంజూరు కావడం జరిగింది అని ఇది గొప్ప విషయం అన్నారు. నూతనంగా ఏర్పడిన పోలీస్ స్టేషన్లో అధికారులకు సిబ్బంది అనుభవం కలిగిన వారిని ఇవ్వడం జరిగింది. అదే విధంగా వారికి క్రైమ్ పై, రిసెప్షన్ డ్యూటీస్ లపై సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. నూతన పోలీస్ స్టేషన్ ల ద్వారా ప్రజలకు మరింత అందుబాటులో ఉంటూ సమస్యలు మరింత తొందరగా పరిష్కారమయ్యే అవకాశం ఏర్పడింది. ప్రజలకు నమ్మకం భరోసా కలిగే విధంగా విధులు నిర్వహిస్తామని సీపీ తెలిపారు.

## ప్రవేట్ స్కూల్స్ కు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న అధికారులు

- ప్రవేట్ స్కూల్స్ అధిక ఫీజుల దోపిడి పై ఎంఈఓకు ఫిర్యాదు
- రంగా రెడ్డి జిల్లా ప్రవేట్ పాఠశాల లో జరుగుతున్న అధిక ఫీజు దోపిడిని అరికట్టాలంటూ బాలాపూర్ ఎంఈఓ కృష్ణకు వినతి పత్రం అందజేసిన బీజెపి నేతలు



**(మహేశ్వర నియోజకవర్గ ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని అక్షర ఇంటర్నేషనల్ స్కూల్,లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, శ్రీ చైతన్య స్కూల్,గాయత్రి స్కూల్,లాంటి అనేక ప్రైవేట్ పాఠశాల లో దోపిడి కొనసాగుతుందని బీజేపీ బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణా రెడ్డి తెలిపారు.ప్రవేట్ పాఠశాలలకు అడ్డు అదుపు లేకుండా ఇష్టం వచ్చినట్లు పేద ప్రజల దోచుక తింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోవడం తో పుట్టగొడుగుల ప్రవేట్ స్కూల్ పుట్టుక వస్తున్నాయని అధికారులకు ఫిర్యాదులు వచ్చిన చూసి చూడనట్టు ఇస్తున్నారని మండిపడ్డారు. పభుత్వ నిబంధనను విరుద్ధంగా వైన్స్ పక్కన ఓ ప్రైవేటు పాఠశాల వెలిసిందని దీని పై చర్యలు తీసుకోవాలని అనేక సార్లు ఫిర్యాదు చేసిన అధికారు లు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నోటీసుల పేరు తో కాలయాపన చేస్తున్నారు తప్ప చర్యలు ఎక్కడ తీసుకోవడం లేదని అన్నారు. బాలాపూర్ మండలం లో ఒక వర్గానికి చెందిన వ్యక్తులు పాఠశాలల వద్ద హిందూ అమ్మాయిని టార్గెట్స్ గా చేసుకొని వేధింపులకు గురి చేస్తున్నారని వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం బీజేపీ సీనియర్ నాయకులు, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్ నవారు శ్రీనివాస్ రెడ్డి వరికుప్పల వెంకటేష్ బ్యాంకు డైరెక్టర్ కళ్లెం లక్ష్మారెడ్డి మంగపతి నాయక్ అంతడుపుల మహేందర్ క్యార గారి అరవింద్ స్వీకృత్ రెడ్డి తోట రవీందర్ రెడ్డి బంగారు సుమన్ చైతన్య శివారెడ్డి కిరణ్ రాజ్ ప్రవీణ్ గౌడ్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం బాధితులకు మౌన కొవ్వొత్తుల నివాళి అర్పించిన మియాపూర్ జనరల్ సెక్రెటరీ యలమంచి ఉదయ్ కిరణ్ మరియు బృంద సభ్యులు

**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు**




అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం దేశాన్ని తీవ్ర విషాదంలో ముంచింది. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినవారికి శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్‌లో మౌన కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించబడింది. శుక్రవారం సాయంత్రం 7 గంటలకు చందానగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ మరియు శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ శ్రీ జగదీశ్వర్ గౌడ్ మియాపూర్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మరియు యువ నాయకుడు యలమంచి ఉదయ్ కిరణ్ ఆయన బృంద సభ్యులు, మన్నేపల్లి సాంబశివరావు , చందానగర్ యువత కాంగ్రెస్ నాయకులు సౌందర్య రాజన్, రవి కుమార్, కావూరి ప్రసాద్, రమేష్, వినోద్ చౌదరి, కామినేని శ్రీనివాస్, రాజు, అశోక్, రాజేష్, మహిళా కాంగ్రెస్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక పౌరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ: "ఇలాంటి ప్రమాదాలు దేశానికి తీరని నష్టం. భవిష్యత్‌లో ఇలాంటి దుర్ఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. బాధితుల కుటుంబాలకు మా పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం." యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ: "ఈ మౌన ర్యాలీ ద్వారా మేము బాధితుల పట్ల మా గాఢ సానుభూతిని వ్యక్తపరుస్తున్నాం. ఇలాంటి విషాద సమయంలో ప్రజలంతా ఒకటిగా ఉండాలి. మన సామాజిక బాధ్యతగా బాధిత కుటుంబాలకు మానవీయంగా మద్దతు ఇవ్వాలి."

## ఈ నెల 16 లోగా ఉచిత పాఠ్య, నోటు పుస్తకాలను విద్యార్థులకు అందించాలి

- జిల్లా విద్యాధికారి ని మాధవి



**సుల్తానాబాద్, ప్రజాతీర్పు రిపోర్టర్**

జిల్లాలోని అన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం లోగా పూర్తి స్థాయిలో విద్యార్థులకు ఉచిత పాఠ్య, నోటు పుస్తకాలను అందించాలని జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి తెలిపారు. ఈ మేరకు మండల విద్యాధికారులు, పాఠశాలల ప్రదానోపాధ్యాయుల తగు చర్యలు గైకొనాలని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1,72,348 పాఠ్య పుస్తకాలు ఇప్పటికే పాఠశాలలకు చేరుకోగా అందులో ఇప్పటి వరకు 50,668 విద్యార్థులకు పంపిణీ చేసినట్టు, మొత్తం 2,11,491నోట్ బుక్స్ పాఠశాలలకు రాగా, అందులో 64,458 నోట్ బుక్స్ ను విద్యార్థులకు అందించినట్లు తెలిపారు.అలాగే మొత్తం 30,687 విద్యార్థులకు ఏక రూప దుస్తులకు గాను 17,866 జతల యునిఫామ్స్ పాఠశాలలకు చేరగా అందులో నుండి 10,281జతల దుస్తులను విద్యార్థులకు అందించినట్లు వివరించారు. పాఠశాలలు ప్రారంభమైన దృష్ట్యా త్వరితగతిన పంపిణీ కార్యక్రమంను పూర్తి గావించాలన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన గ్రాండ్ పేరెంట్ టీచర్స్ పత్తిపాక ఉన్నత పాఠశాల, పెద్దపల్లి బాలుర ఉన్నత పాఠశాలల సమావేశాలకు డి.ఇ.ఓ హాజరైనారు. అలాగే కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పాఠశాలను ఆమె సందర్శించినారు. గురువారం నాటికి 1924 ప్రవేశాలు జిల్లా వ్యాప్తంగా 1, 6వ తరగతుల్లో నమోదు అయినట్టు తెలిపారు.

## విరిగిన తలుపే కాపాడింది!..

మృత్యుంజయుడు రమేశ్ మనోగతం అదృష్టం తోపాటు సకాలంలో వేగంగా నిర్ణయం తీసుకోవడం వల్లే తాను ప్రాణాలతో బయట పడగ లిగానని అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదంలో మృత్యుంజయుడిగానిలిచిన 40 ఏండ్ల ప్రవాస భారతీయుడు, బ్రిటిష్ వ్యాపారి విశ్వాస్‌కుమార్ రమేశ్ తెలిపారు.

# జిల్లాలోని ప్రతి ఒక్కరికి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి దండే భూమన్న, జూన్. 13. 2025:**




జిల్లాలో నిరక్షరాస్యులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వయోజన విద్యాధికారి ఎ.పురుషోత్తం నాయక్, జిల్లా షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి సి.సి.లు, ఎ.పి.ఎం.లు, ఆపరేటర్లతో న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమం ద్వారా జిల్లాలో నిరక్షరాస్యులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. జిల్లాలో 15 సం?లపై బడిన 1 లక్షా 20 వేల మంది నిరక్షరాస్యులను గుర్తించడం జరిగిందని, కార్యక్రమం మొదటి విడతలో భాగంగా 30 వేల 600 మందిని అక్షరాస్యులుగా మార్చేందుకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని కాసిపేట మండలాన్ని ఎంపిక చేసి 100 శాతం అక్షరాస్యత మండలంగా మార్చడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఉల్లాస్ యాప్ ద్వారా ఈ నెల 20వ తేదీ లోగా నిరక్షరాస్యుల వివరాలను నమోదు చేయాలని, అక్షరాస్యులుగా మారిన వారికి ధృవీకరణ పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. వయోజనులు చదువుకున్నట్లయితే పిల్లలకు విద్య అభ్యసించేందుకు ఆసక్తి పెరుగుతుందని, రైసింగ్ తెలంగాణ 2047లో భాగంగా న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, లక్ష్యాలను 100 శాతం సాధించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్య బోధనలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వాలంటీర్లు ఉల్లాస్ యాప్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, ఆ దిశగా సెర్ఫ్, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేసి అక్షరాస్యుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు.

# నోట్ బుక్స్ బ్యాగులు పంపిణీ చేసిన శివగల లావణ్య జగన్

- మంఖల్ ప్రైమరీ స్కూల్లో నోట్ బుక్స్ బ్యాగులు పంపిణీ
- మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మహిళ విభాగం జనరల్ సెక్రెటరీ శివగల లావణ్య జగన్

(మహేశ్వరం నియోజకవర్గం ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం మంకల్ గ్రామంలో.. ఉన్నటువంటి ప్రైమరీ స్కూల్లో బిఆర్ఎస్పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళ విభాగం జనరల్ సెక్రటరీ శివగల లావణ్య జగన్ విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్కు లు మరియు బ్యాగు లు పంపిణీ చేసిన అనంతరం చిన్నారులతో అక్షరాలు రాయించడం మరియు తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన ప్రభుత్వం చే నియమించబడ్డ మంచి టీచర్లతో విద్య బోధన అందించడం జరుగుతుంది కాబట్టి మీ పిల్లలని తప్పనిసరి స్కూలుకు పంపాల్సిందిగా శివగల లావణ్య జగన్ తల్లిదండ్రులకు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు టీచర్లు పాల్గొనడం జరిగింది.

## సురుచి స్వర్ణ ధమాకా ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ ప్రపంచకప్



సురుచి స్వర్ణ ధమాకా ప్రతిష్టాత్మక ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ ప్రపంచకప్‌లో భారత యువ షూటర్ సురుచి ఇందర్‌సింగ్ స్వర్ణ ధమాకాతో అదరగొట్టింది. వరుసగా మూడు ప్రపంచకప్ టోర్నీల్లో పసిడి పతకాలను దక్కించుకుని సత్తాచాటింది. ఇప్పటికే బ్యూనస్ ఎయిర్స్, లిమా మెగాటోర్నీల్లో స్వర్ణాలు సాధించిన సురుచి తాజాగా మ్యూనిచ్‌లోనూ అద్భుత ప్రదర్శనతో కదంతొక్కింది.




# ఉప్పల్‌లో భారత్, కివీస్ టీ20 మ్యాచ్!

**ఉప్పల్‌లో భారత్, కివీస్ టీ20 మ్యాచ్! హైదరాబాద్ క్రికెట్ అభిమానులకు తీపి కబురు! నగరంలోని ఉప్పల్‌లో ఉన్న రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం మరో ధనాధన్ పోరుకు ఆతిథ్యమివ్వనుంది. వచ్చే ఏడాది జనవరిలో భారత పర్యటనకు రానున్న న్యూజిలాండ్‌తో టీమ్‌ఇండియా ఇక్కడ ఒక టీ20 మ్యాచ్ ఆడనుంది.**

హైదరాబాద్ క్రికెట్ అభిమానులకు తీపి కబురు! నగరంలోని ఉప్పల్‌లో ఉన్న రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం మరో ధనాధన్ పోరుకు ఆతిథ్యమివ్వనుంది. వచ్చే ఏడాది జనవరిలో భారత పర్యటనకు రానున్న న్యూజిలాండ్‌తో టీమ్‌ఇండియా ఇక్కడ ఒక టీ20 మ్యాచ్ ఆడనుంది. మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడేందుకు గాను కివీస్ జట్టు జనవరిలో భారత్‌కు రానుంది. ఈ మేరకు బీసీసీఐ.. హైదరాబాద్‌తో పాటు జైపూర్, మొహాలి, ఇండోర్, రాజ్‌కోట్, గువహతి, త్రివేంద్రం, నాగ్‌పూర్ వేదికలను ఖరారు చేసినట్టు సమాచారం. శనివారం జరుగబోయే బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ సమావేశం అనంతరం ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ వెలువడనుంది. ఉప్పల్‌లో చివరిసారిగా భారత్.. నిరుడు అక్టోబర్‌లో బంగ్లాదేశ్‌తో మ్యాచ్ ఆడగా ఆ పోరులో టీమ్‌ఇండియా ఏకంగా పొట్టి క్రికెట్‌లో తమ అత్యధిక పరుగుల రికార్డు (297/6)ను నమోదుచేసిన విషయం విదితమే.

## గదకు చేరువలో.. మార్క్మ సూపర్ సెంచరీ రాణించిన బవుమా



దశాబ్దాల ఐసీసీ ట్రోఫీ కలను నెరవేర్చుకునేందుకు దక్షిణాఫ్రికా వడివడిగా ముందుకు సాగుతున్నది. సెషన్ సెషన్‌కూ ఆధిక్యం చేతులు మారుతున్న ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌లో ఆస్ట్రేలియాతో తలపడుతున్న ఆ జట్టు.. 'గద'ను చేజిక్కించుకునేందుకు గాను 69 పరుగుల దూరంలో నిలిచింది. లార్డ్స్ వేదికగా జరుగుతున్న డబ్ల్యూటీసీ ఫైనల్‌లో ఆస్ట్రేలియా నిర్దేశించిన 282 పరుగుల ఛేదనలో మూడో రోజు ఆట ముగిసే సమయానికి సఫారీలు 213/2తో గెలుపు దిశగా సాగుతున్నారు. ఓపెనర్ ఎయిడెన్ మార్క్మ (159 బంతుల్లో 102 నాటౌట్, 11 ఫోర్లు) తన కెరీర్‌లో చిరస్మరణీయ శతకంతో కదం తొక్కగా కెప్టెన్ టెంబ బవుమా (121 బంతుల్లో 65 నాటౌట్, 5 ఫోర్లు) అదరగొట్టడంతో సఫారీలు లక్ష్యానికి చేరువయ్యారు. అంతకుముందు ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 207 పరుగులకు ఆలౌట్ అయింది. మిచెల్ స్టార్క్ (58 నాటౌట్) పోరాడాడు. ఆట తొలి రెండు రోజుల మాదిరిగా కాకుండా మూడో రోజు పూర్తిగా ఎండ కాయడంతో బౌలర్ల పప్పులేమీ ఉడకలేదు. రెండ్రోజుల్లో 28 వికెట్లు తీసిన ఇరు జట్ల పేసర్లు.. మూడో రోజు తీసింది మూడు వికెట్లే.. మరో రెండ్రోజుల ఆట మిగిలిఉన్న ఈ మ్యాచ్‌లో ఏదైనా అద్భుతం జరిగితే తప్ప దక్షిణాఫ్రికా గెలుపును అడ్డుకోవడం కంగారూలకు కష్టమే! భోజన విరామానికి వెళ్లొచ్చి 282 పరుగుల ఛేదనను ఆరంభించిన సఫారీలకు మూడో ఓవర్లోనే తొలి దెబ్బ తగిలినా తర్వాత నిలబడింది.



## ఎన్నాళ్ళకెళ్ళకు.. ఈ హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా..? రవితేజతో డిజాస్టర్ మూవీ..

అదితి గౌతమ్ పేరు చెబితే గుర్తుపట్టడం కష్టమే. కానీ మాస్ మహరాజా రవితేజ నటించిన నేనింతే సినిమా హీరోయిన్ అంటే మాత్రం ఠక్కున గుర్తుపట్టేస్తారు. డైరెక్టర్ పూరీ జగన్నాథ్, రవితేజ కాంబోలో వచ్చిన ఈ సినిమా 2008లో విడుదలై మిశ్రమ స్పందన అందుకుంది. అప్పట్లో ఈ మూవీ కమర్షియల్ హిట్ కాకపోయినప్పటికీ స్టోరీ, డైలాగ్స్, జనాలకు ఎక్కువగా కనెక్ట్ అయ్యింది. ఈ చిత్రంలో రవితేజ సరసన నటించి మెప్పించింది అదితి గౌతమ్.. అలియాస్ శియా గౌతమ్. ఈ మూవీతోనే తెలుగు తెరకు పరిచయమైంది.

# ఓటీటీలోకి వచ్చేసిన 'రానా నాయుడు 2'..



విక్టరీ వెంకటేష్, రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో నటించిన 'రానా నాయుడు' వెబ్ సిరీస్ సీజన్ 2 తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, ఇంగ్లీష్ భాషల్లో ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటులో ఉంది. అమెరికన్ సిరీస్ రే డోనవన్‌కి రీమేక్‌గా వచ్చిన ఫస్ట్ సీజన్ మంచి విజయాన్ని అందుకుంది. దీంతో దీనికి కొనసాగింపుగా రెండో సీజన్‌ను తీసుకువచ్చారు మేకర్స్. కరణ్ అంశుమాన్, సుపర్ణ్ ఎస్. వర్మ సంయుక్తంగా దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్‌లో సుర్వీన్ చావ్లా, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, గౌరవ్ చోప్రా, ప్రియ బెనర్జీ, రాజేష్ జైస్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.



# అమీర్ సినిమా వద్దనుకున్నా!



**90వ దశకంలో యువతరం కలల రాణిగా భాసిల్లింది కాజోల్. అనేక బ్లాక్‌బస్టర్ చిత్రాలు ఆమె ఖాతాలో ఉన్నాయి. ఈ సీనియర్ నటి తాజాగా 'మా' సినిమాతో ప్రేక్షకుల ముందుకురాబోతున్నది. మైథలాజికల్ హారర్ డ్రామాగా తెరకెక్కించారు. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో కాజోల్ ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. తాను తిరస్కరించిన కొన్ని చిత్రాలు బ్లాస్‌బస్టర్ హిట్స్‌గా నిలిచాయని, అయినా తాను పెద్దగా బాధపడలేదని చెప్పింది. ఈ సందర్భంగా అమీర్‌ఖాన్ క్లాసిక్ చిత్రం '3ఇడియట్స్' గురించి మాట్లాడింది. 'ఈ సినిమాలో తొలుత నాయికగా నన్నే అడిగారు. ఎందుకో తెలియదు కానీ వద్దనుకున్నా. ఆ సినిమా ఏ స్థాయిలో విజయం సాధించిందో అందరికి తెలిసిందే. '3 ఇడియట్స్' రిలీజ్ తర్వాత నా సన్నిహితులు నా నిర్ణయం తప్పని పదేపదే గుర్తు చేసేవారు. సినిమా వదులుకున్నందుకు నేనేమి బాధపడలేదు. చక్కటి ప్రతిభగల నటినే ఆ పాత్ర వరించింది. కొన్ని సినిమాలు కొందరికే రాసిపెట్టుంటాయి' అని కాజోల్ వ్యాఖ్యానించింది. భారతీయ సినిమాలో తొలిసారి 300కోట్లు సాధించిన చిత్రంగా '3ఇడియట్స్' చరిత్ర సృష్టించింది.**

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020